ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 234, పేజీలు - 09
గురువారం, నవంబర్ 30, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఓటరు చైతన్యమే ప్రజాస్వామ్యానికి రక్ష

## - పట్టణ ఓటర్లు ఓటెత్తితే సంచలనమే





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న ఎన్నికల రోజు రానే వచ్చింది. తమ సపోర్టర్లు అందరితో ఓట్లు వేయించుకోవడానికి రాజకీయ పార్టీలు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తాయి. కానీ జనం ఆసక్తి చూపించపోతే మాత్రం ఓటింగ్ శాతం పెరగదు. దేశంలో ఇతర రాష్ట్రాలతో తెలంగాణలో పోలింగ్ శాతం కాస్త బెటర్ గానే ఉంటుంది. 70 నుంచి 75 శాతం మధ్య ఓటింగ్ నమోదవుతోంది. కానీ పాతిక శాతం మంది ఓటింగ్ కు దూరంగా ఉండటం అంటే చిన్న విషయం కాదు. పైగా పట్టణాల్లో పోలింగ్ శాతం యాభై శాతం వరకే ఉంటోంది. ఎంత ఎక్కువ మంది ఓటు వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం అంత బలంగా ఉంటుంది.

### ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత ఓటు హక్కు వినియోగం

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించి హక్కు ఇచ్చేది ఓటు. మన రాష్ట్ర దేశ స్థితిగతులనే మార్చే శక్తి ఓటుకు ఉంది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ఓటు వేయకపోతే పౌరుడిగా బాధ్యతల్లో ఫెయిల్ అయినట్లే.

### ఓటు విలువ తెలియకపోవడమే అసలు సమస్య

ఓటు హక్కు వల్ల రాజకీయాల్లో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. ఫలితంగా ఎన్నికల్లో ప్రభావం చూపుతున్న కులం, మతం, ధనం లాంటి అంశాల ప్రభావం తగ్గే అవకాశం ఉంది. ఓటు విలువ తెలియక కొంత మంది ఓటింగ్‌కు దూరం అవుతుంటే, ఓటు ప్రాముఖ్యత తెలిసినా నిర్లక్ష్యంతో మరికొంత మంది ఓటు వేయటానికి అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో, విద్యావంతులు నివసించే ప్రాంతాల్లో 50 శాతం ఓటు నమోదు కావడమే గగనమైపోతోంది. అభ్యర్థులు ఎవరూ నచ్చక ఓటు వేయడానికి దూరంగా ఉండే వాళ్ళని పోలింగ్ కేంద్రాలకు రప్పించడానికి ఎన్నికల సంఘంపై అభ్యర్థులు ఎవరూ కాదు ఆప్షన్ చేర్చిన ప్రయోజనం కానరావడం లేదు. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో ఉన్నతమైన చట్టసభలలో నిజాయితీపరులు, సమర్ధులు, సేవా గుణం ఉన్నవారు పోటీ చేసి గెలుపొందడం వల్ల రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్న దేశ భవిష్యత్తుకు, సమాజ నిర్మాణానికి పునాదులు పడతాయి. 2019లో జరిగిన 17వ లోకసభ ఎన్నికల్లో 67 శాతం మాత్ర మే ఓటింగ్ నమోదయింది.

### సెలవులు ఇచ్చినా హైదరాబాద్‌లో ఓటింగ్ తక్కువ

పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి సిటీల్లో రాను రాను పోలింగ్ తగ్గుతోంది. 2014లో హైదరాబాద్‌లో 53శా తం పోలవగా 2018లో 51 శాతం మాత్రమే నమోదైంది. విద్యావంతులు ఉండే నగరం చైతన్యవంతులయిన నగరం ఓటు హక్కు తెలిసిన నగరంలో ఇలా తక్కువ ఓటింగ్ ఎందుకు నమోదవుతోంది.? ఒక్క సారి కాదు, హెూరాహెూరీగా ఎన్నికలు జరిగి దాదాపు ప్రతి ఇంట్లోనూ ఎన్నికల గురించి చర్చ జరిగే రోజులు ఇవి. ఇలాంటి సందర్భాల్లోనూ ఓటింగ్ ఎందుకు తక్కువ నమోదవుతోంది. సెలవు ఇచ్చి మరీ ఓటు వేయమంటే ప్రజలు వేయడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దేశంలో ప్రజాస్వామిక ఫలాలు అధికంగా అనుభవిస్తున్న విద్యావంతులు, పట్టణ ప్రాంతాలు, మహానగరాల్లోని సంపన్న వర్గాలు ఓటింగ్ పట్ల అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు. దీనికి భిన్నంగా ప్రజాస్వామ్య ప్రయోజనాలకు దూరంగా ఉన్న వర్గాల ప్రజలే ఓటు వేయడానికి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తున్నారు.

### ఓటింగ్ శాతం తక్కువ ఉండటానికి పోలింగ్ జాబితాలో పొరపాట్లు కూడా కారణం

ఎన్నికల కమిషన్ ఓటింగ్ శాతాన్ని పెంపొందించడానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్న ప్రయోజనం కనిపించడం లేదు. అనేక దేశాల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం తప్పనిసరి. బెల్జియం, ఆస్ట్రేలియా, సింగపూర్ లాంటి దేశాల్లో ఓటు వేయనట్లయితే జరిమానాలు విధిస్తారు. భారత దేశంలో కూడా నిర్బంధ ఓటింగ్ విధానం ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందనే చర్చ రావడానికి కారణం 30 శాతం మంది ప్రజలు ఓటింగ్ కు దూరంగా ఉంటూండమే. అయితే ఓటు వినియోగం పర్సంటేజీ తక్కువగా నమోదవడానికి ఓటర్ల జాబితాలో పొరపాట్లకు కారణమన్న విమర్శలు ఉన్నాయి. ఓటరు గుర్తింపు కార్డులున్నా ఓటరు జాబితాలో పేరు లేకపోవటం, దరఖాస్తు చేసుకున్నా ఓటు ఇవ్వకపోవడం అలాగే ఊళ్లలో ఓట్లు ఉన్నా డూప్లికేటింగ్ ఎక్కువగా ఉండటం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. ఊళ్లలో ఓట్లు ఉన్న వారు. తమ ఊరి నుంచి వచ్చే ఒత్తిడి రానుపోను చార్జీలకు తోడు పైన ఎంతో కొంత రాజకీయ పార్టీలు ఇస్తూండటంతో ఊళ్లలోనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంది. ఇక్కడ తప్పు ఓటర్లదే కాదు సమగ్రంగా ఓటర్ జాబితా తయారు చేయాల్సిన వారిది కూడా ఉంది.

**ప్రజాస్వామ్యానికి మూలం ఓటు కాబట్టి అన్ని వైపుల నుంచి ఓటు విషయంలో పవిత్రంగా వ్యవహరిస్తే మన ప్రజాస్వామ్యం ఎప్పటికీ సజీవంగా ఉంటుంది. లేకపోతే బనానా రిపబ్లిక్ గా మారిపోతుంది.**

## ఓటెత్తనున్న తెలంగాణ

### - పోలింగ్‌కు సర్వం సిద్ధం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. దేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ముఖ్యంగా మూడు పార్టీల మధ్యే కనిపిస్తోంది. అధికారిక బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ బీజేపీల మధ్యే పోటీ ఉంది. ఇక 119 అసెంబ్లీ స్థానాల్లో నేడు పోలింగ్ జరుగుతుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సాగుతుంది. చివరి నిమిషంలో క్యూలైన్లలో నిల్చున్న వారికి ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అనుమతిస్తోంది.

## పౌరసత్వ సవరణ చట్టం అమలును

# ఎవరూ అడ్డుకోలేరు

- 2019లో సీఏఏను తీసుకువచ్చిన కేంద్రం
- బిల్లుకు పార్లమెంటులో ఆమోదం
- మైనారిటీల జాబితాలో ముస్లింలను చేర్చకపోవడంపై దేశవ్యాప్త నిరసనలు
- ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా సీఏఏను వ్యతిరేకిస్తున్నారన్న అమిత్ షా



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్ 2019లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) తీసుకువచ్చింది. ముస్లిం ప్రాబల్య దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ తదితర దేశాల్లో మత పరమైన హింస, వివక్షకు గురయ్యే మైనారిటీలకు ఆశ్రయం, భారత పౌరసత్వం కల్పించడమే ఈ చట్టం పరమావధి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి 2014 డిసెంబరు 31కి ముందు భారత్ లోకి ఎలాంటి పత్రాలు లేకుండా వచ్చిన హిందువులు, సిక్కులు, పార్సీలు, క్రైస్తవులు, బౌద్ధ మతస్తులు, జైనులకు సీఏఏ ద్వారా భారత పౌరసత్వం అందించే వీలుంటుంది. అయితే, ఈ చట్టంలోని మైనారిటీల

6లో ▶

# ఎలక్షన్ ఎఫెక్ట్

## - ముగ్గురు పోలీసు అధికారులపై సస్పెన్షన్ వేటు

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో సిన్సియర్ గా పని చేయాల్సిన పోలీసు అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరించారు. ఫలితంగా ఎన్నికల సంఘం వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ చీఫ్ సెక్రటీకి లేఖ రాసింది. ఈసీ లేఖతో ముగ్గురు పోలీసు అధికారులపై వేటు పడింది.**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల కమిషన్ వేటు వేసింది. ఎన్నికల విధుల్లో పక్షపాతం చూపించారని ముగ్గురు పోలీసు అధికారులను ఈసీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ పరిధిలో నగదు పట్టుబడిన వ్యవహారంలో పక్షపాతం చూపించారన్న

6లో ▶

## టీడీపీ-జనసేన పొత్తుకు

# జగనే కారణం

- 212వ రోజు కొనసాగిన యువగళం
- ముమ్మిడివరం నియోజకవర్గంలో పాదయాత్ర
- 2,900 కి.మీ మైలురాయి చేరుకున్న యువగళం
- ముమ్మిడివరం బహిరంగ సభలో సీఎం జగన్ పై లోకేశ్ విమర్శనాస్త్రాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇప్పటికే వైసీపీ మరోసారి ఒంటరి పోరుకు సిద్ధమవుతుండగా విపక్ష టీడీపీ, జనసేన పొత్తుతో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాయి. కలిస్తే బీజేపీని కూడా కలుపుకుని, లేదంటే ఇరు పార్టీలు కలిసి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. వీరిద్దరి పొత్తుపై వైసీపీ నిత్యం విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీ నేత నారా లోకేష్ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలో చంద్రబాబు-పవన్ కళ్యాణ్ కలవకుండా సీఎం వైఎస్ జగన్ అడ్డుకునేందుకు ప్రయత్నించారని టీడీపీ నేత నారా లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ బీఆర్ అంబేద్కర్ జిల్లా ముమ్మడివరంలో మాట్లాడారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల తర్వాత టీడీపీ-జనసేన ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వం పెడుతున్న కేసులపై స్పందిస్తూ తమది అక్రమ కేసులకు భయపడే కుటుంబం కాదన్నారు. తన పాదయాత్ర అడ్డుకోవడానికి

6లో ▶

## కాయ్ రాజా

# కాయ్

### - తెలంగాణ ఎన్నికల ఫలితాలపై పందేలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పోటీ ఏదైనా బెట్టింగ్ ఖాయం అన్నట్లుగా ప్రస్తుత పరిస్థితి మారిపోయింది. తెలంగాణ ఎన్నికలపైనా అదే విధమైన బెట్టింగ్‌లు జరుగుతున్నయి. క్రికెట్, ఇతరత్రా పోటీలపై బెట్టింగులు నిర్వహించిన ఆన్లైన్ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లు ఇప్పుడు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై వాటి కన్ను పడింది. తెలంగాణ ఎన్నికల ఫలితాలపై బరిలోకి దిగిన పందెం రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటూ జోరుగా బెట్టింగ్స్ కాస్తున్నారు. ఈ సారి పలానా పార్టీ అధికారంలోకి రాబోతోందని, పలానా నియోజకవర్గంలో పలానా అభ్యర్థి గెలవబోతున్నారంటూ భారీగా పందాలు వేస్తున్నారు. వందకు వెయ్యి, వెయ్యికి లక్ష అంటూ బెట్టింగ్ బంగారాజులు పందేలు కాస్తున్నారు. పెద్ద లీడర్లు తలపడుతున్న నియోజకవర్గాల్లో

6లో ▶

# 13 లక్షల కోట్ల పెట్టుబడులు 6 లక్షల ఉద్యోగాలు

## - ఏపీ సీఎం జగన్ కీలక ప్రకటన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పారిశ్రామిక రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని సీఎం జగన్ తెలిపారు. 6 లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు పరిశ్రమలు వర్చువల్ గా ప్రారంభించారు సీఎం వైఎస్ జగన్. పారిశ్రామిక రంగం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. కలెక్టర్లు కూడా ఈవిషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలని స్పష్టం చేశారు. 386 ఎంవోయూలు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్‌లో చేసుకున్నాం 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు వేసుకున్నాం. 6 లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు వేస్తున్నాం అని వెల్లడించారు.

### 13 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా ప్రయత్నాలు

సమ్మిట్ లో చేసుకున్న ఒప్పందాలన్నీ నెలకొల్పేలా ప్రతినెలా సమీక్ష చేస్తూ పురోగతి కోసం చర్యలు తీసుకున్నాం.. 33 యూనిట్లు ఇప్పటికే ఏర్పాటై ఉత్పత్తులు ప్రారంభించాయి. 94 ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు సీఎం జగన్. నెలకు కనీసం రెండు సమీక్షా సమావేశాలు జరుగుతున్నాయి.. ప్రతి అడుగులోనూ

6లో ▶

# కేటీఆర్‌పై చర్యలు తీసుకోండి

## - సీఈసీ వికాస్ రాజ్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేంద్ర ఎన్నికల అధికారికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ కు కాంగ్రెస్

6లో ▶

# ఓట్ల కోసం కదిలిన ముంబయి

# గంగపుత్రులకు తీవ్ర ప్రయాణ అసౌకర్యం

**-రైళ్లు లేక తీవ్ర అవస్థలు పడ్డామంటున్న తెలంగాణ వాసులు - కుటుంబంతో కలిసి అసౌకర్యంతోనే ప్రయాణించామని ఆవేదన**

**-ఆనంద్'వన్ రైలును మళ్లీ నడిపించాలని ప్రయాణికుల డిమాండ**

**మంథని (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ముంబైలో ఉండే గంగపుత్రులు స్వరాష్ట్రానికి కదిలారు. ఈ మేరకు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఇందుకోసం మహారాష్ట్ర రాజధాని ముంబయి వలసజీవులు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు.



### ఎన్నికలు ఎప్పుడొచ్చినా స్వరాష్టానికే..

ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా, అదీ పార్లమెంట్, అసెంబ్లీ ఎద్దైనా తమ స్వస్థంలో, సొంత నియోజకవర్గంలో ఓటును సద్వినియోగం చేసుకునేందుకు ముందుంటారు.
ఉన్న ఊర్లో ఉద్యోగ, ఉపాధి కరవై వలసజీవుల బతుకులు ఒక కాలు కన్న ఊరిలో ఉంటే, మరో కాలు పొట్టకూటి కోసం మహానగరంలో ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే పెద్దపల్లి, మంథని, రామగుండం, మంచిర్యాల నియోజకవర్గాలకు చెందిన గంగపుత్రులు మంగళవారం తెలంగాణకు బయలుదేరారు.

### మంథని వాసులు..

ఇదే సమయంలో మంథని పరిధిలోని బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపుర్, రామగుండం, లింగాపురం, వేంనూరు, ఎల్లంపల్లి, శేట్ పల్లి గ్రామాల ప్రజలు స్వగ్రామాలకు పయనమయ్యారు.

### ముంబయి టూ రామగుండం రైలు కావాలి..

గత వారంలో నేవీ ముంబయి, భీవండి, ముంబయి నుంచి తెలంగాణకు బయలుదేరిన వలస జీవులకు ప్రత్యేక రైలు, బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటుమని అఖిల భారత గంగపుత్ర మహాసభ జాతీయ కార్యదర్శి గుమ్ముల లక్ష్మినారాయణ గంగపుత్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### అసౌకర్యంతో కూడిన ప్రయాణం..

కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి నిజమాబాద్, వరంగల్, మహబూబ్ నగర్ తదితర జిల్లా వాసులు సైతం రవాణా వ్యవస్థ లేక తీవ్ర అసౌకర్యంతో కూడిన ప్రయాణం చేస్తున్నామని వలస జీవులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
వారాంతపు ఆనందవన్ రైలు ఎల్.టీ.టీ టెర్మినస్ నుంచి కాజీపేట జంక్షన్ వరకు నడిచేదని, 2020 నుంచి ఆ రైలు లేకపోవడం వల్ల ముంబయి నుంచి రాష్ట్రానికి రావాలంటే తల్లడిల్లిపోతున్నామన్నారు.

### కుటుంబం, పిల్లలతో సహా ఇబ్బందికర ప్రయాణం..

కుటుంబ సభ్యులు, చంటి పిల్లలతో దాదాపు రెండు రైళ్లు మారాల్సి వస్తుందని, ఇంత దూర ప్రయాణం నరకమని వాపోతున్నారు. ఇంత దూర ప్రయాణంలో కుటుంబంతో కలిసి ఎన్నికల కోసం రావడం అంటే చాలా ఇబ్బందికరమన్నారు.

### ఆనంద్'వన్ రైలును పునరుద్ధరించాలి..

అయితే ప్రయాణంలో తీవ్ర అసౌకర్యం ఉన్నా మంగళవారం ముంబయి నుంచి పూణె మీదుగా విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ రైల్లో ప్రయాణించి గమ్యస్థానం చేరుకుంటున్నామన్నారు.
సదరు ఆనంద్ వన్ రైలును తిరిగి ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఎన్నికల సంఘాన్ని కోరుతున్నామన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వంపై వ్యతిరేకత కారణాలేవి ?

- రాష్టమంతట బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేఖత
- ఉద్యోగుల్లో తారస్థాయికి చేరిన అసంతృప్తి
- పార్టీ పేరు మార్పే అసంతృప్తికి ఆజ్యాం పోసిందా.?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలే ప్రజా ఆగ్రహానికి కారణమా.?
- ప్రత్యక్ష అనుభవాలతో పెరిగిన అసంతృప్తులు
- పూర్తిగా బీఆర్ఎస్ వ్యాక్తిరేకత రాష్టమంతా ఇదే పరిస్థితి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అభివృద్ధిలో తెలంగాణ అన్ని రాష్ట్రాలకన్నా ముందుండి, పదేళ్లలో ఏ రాష్ట్రం సాధించనంత అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ నాయకులు చెప్పే పలుకులు. అయితే ఎన్నారైలు కూడా ఇదే వాస్తవం అని నమ్ముతున్నారు. ఇటీవల సినీ నటుడు రజనీకాంత్ ఇదే విషయాన్ని న్యూయార్క్‌తో పోలుస్తు ప్రశంసించారు. తెలుగు ఎన్నారైలు కూడా గణనీయమైన మార్పులు వచ్చాయని ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. కాని ఆశ్చర్యకరంగా, పురోగతి కనిపించినప్పటికీ, పలు సర్వేల పలితాలు సూచించినట్లుగా అధికార పార్టీపై తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గచ్చిబౌలికి నిలయమైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉంది, బీఆర్ఎస్ మూడవ స్థానంలో వెనుకబడి ఉంది. ఇలాంటి నియోజకవర్గాలలో అసలు బీఆర్ఎస్‌పై అంత వ్యతిరేకత ఏంటి అన్న ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. అభివృద్ధి స్పష్టంగా ఉన్నా నాయకుల తీరు, వారి అరాచకాలు, కబ్జాలు, కమీషన్లు, అనుచరులకు దోచిపెడుతున్న తీరు బీఆర్ఎస్‌పై వ్యతిరేకతకు ప్రధాన కారణం.

### ప్రత్యక్ష అనుభవాలతో పెరిగిన వ్యతిరేకత

అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు కేసీఆర్ పదే పదే చెబుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బాధితులు కూడా రోజురోజుకు పెరుగుతున్నారు. ప్రజాప్రతినిధుల పేరుతో దందాలు, సెటిల్‌మెంట్లు, కబ్జాలు, ఎదురించిన, ప్రశ్నించిన వారిపై పోలీసులతో కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం వంటి అనేక కారణాలతో ప్రజలు ప్రత్యక్షంగా ఇబ్బంది పడుతున్నారు. అధికార పార్టీ దోరణి సామాన్యుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఈ వ్యతిరేకతే. తెలంగాణ సమాజం మార్పు కోరుకునేలా చేసింది.

### రాష్టమంతటా ఇదే పరిస్థితి

శేరిలింగపల్లి మాత్రమే కాదు ఇలాంటి అకృత్యాలు రాష్ట్రమంతటా కొనసాగుతున్నాయి. మరోవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోయిన లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం, నోటిఫికేషన్లు ఇచ్చి వాటి ప్రశ్నపత్రాలు లీక్ చేయడం, డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకోవడం లాంటి కారణాలు కూడా ఇందుకు తోడవుతున్నాయి. ఇక ధోరణి కారణంగా గ్రామీణ రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దళారీ వ్యవస్థ ఉండకూడదనే ధరణి తెచ్చామని సీఎం కేసీఆర్ చెబుతున్నా ధరణి పేరుతో నాయకులు, అధికారులు పేద, మధ్యతరగతి రైతులను దోపిడీ చేస్తున్నారు. రైతుకు భూమిపై ఉన్న మమకారాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.

### ప్రభుత్వ ఉద్యోగుల్లో

ప్రభుత్వ ఉద్యోగులలో దాదాపు 95% మంది అసంతృప్తితో ఉన్నారు. బకాయిలు, డీఏల వంటి మొత్తాలతో పాటు జీతాల పంపిణీలో జాప్యం పాలకులపై వ్యతిరేకతను పెంచింది. రాష్ట్రం ఆర్థికంగా పటిష్టంగా ఉందని అభివర్ణిస్తున్నప్పటికీ జీతాలు చెల్లించలేకపోవడం ఆగ్రహానికి కారణమైంది. ఆంధ్రప్రదేశ్ కన్నా అధ్వానంగా రాష్ట్ర ఉద్యోగుల పరిస్థితి ఉంది.

### పార్టీ పేరు మార్పు

ఈ మనోవేదనల మధ్య, టీఆర్ఎస్‌గా ఆవిర్భవించిన పార్టీ బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిందని, దాని పేరుతో 'తెలంగాణ' నుంచి నిర్లిప్తతను సూచిస్తుందని, రాష్ట్ర ప్రజల సొమ్మును తీసుకెళ్లి పంజాబ్, మహారాష్ట్రలో ఖర్చు చేయడం వంటి కారణాలు కూడా బీఆర్ఎస్‌పై వ్యతిరేకతకు మరో కారణం.

# సిరా చుక్క కథ తెలుసా.?

- ఎలక్షన్లు అంటే ఠక్కున గుర్తొచ్చేది సిరా మార్కు
- అసలు సిరా చుక్క ఎక్కడ తయారు చేస్తారో తెలుసా
- అసలు ఆ గుర్తు ఎందుకు వేస్తారు?

**(ప్రజాప్రశ్న ప్రత్యేకం)**




ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికల సందడి నెలకొంది. నేడు రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. అయితే ఎన్నికలంటే మనకు ఠక్కున గుర్తొచ్చేది సిరా చుక్క. ఎన్నికల్లో ఓటరు తన ఓటుహక్కు వినియోగించుకున్నాక సిరా మార్క్ చూపిస్తూ 'నేను ఓటేశానోచ్..' అంటూ సగర్వంగా చెప్పుకుంటారు. ఇంకొందరు సెల్ఫీలు తీసుకొని సోషల్ మీడియాలోనూ అప్‌లోడ్ చేస్తారు. అయితే ఎన్నికల్లో వాడే సిరా మార్క్ మనం తుడిచినా పోదు. ఒక్కసారి సిరా గుర్తు వేలిపై పడితే.. 72 గంటల వరకు చెరిగిపోదు. మరోసారి బోగస్ ఓట్లు (దొంగ ఓట్లు) వేయకుండా ఎన్నికల సంఘం దీన్ని ప్రవేశపెట్టింది. ఈ సిరా ఇంకును కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌కు చెందిన మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ కంపెనీ తయారు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 1962లో సిరా ఉత్పత్తి కోసం ఈ కంపెనీకి అనుమతిచ్చింది. నేషనల్ ఫిజికల్ ల్యాబరేటరీస్ ఫార్ములాతో సిరా ఉత్పత్తి బాధ్యతను ఈ కంపెనీకి అప్పగించారు. ఈ ఫ్యాక్టరీని మైసూర్ మహరాజు కృష్ణరాజ వడయార్-4 , 1937లోనే స్థాపించారు. ఈ ఫ్యాక్టరీలో తయారయ్యే ఇంకునే దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల్లో ఉపయోగిస్తున్నారు. ఈ సిరాలో 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉన్నందున వేసిన వెంటనే చెరిగిపోదు.సిరా గుర్తుపై ఎన్నికల సంఘం నిబంధనలు కూడా ఉన్నాయి. 37(1) నిబంధన ప్రకారం ఓటర్ ఎడమచేతి వేలుపై సిరా గుర్తును చూడాల్సిన బాధ్యత పోలింగ్ అధికారికి ఉంటుంది. 2006 ఫిబ్రవరి ఒకటి నుంచి ఓటరు ఎడమ చేతి చూపుడు వేలు గోరు పైభాగం నుంచి కిందివరకు సిరా గుర్తువేస్తున్నారు. అంతకన్నా ముందు వరకు గోరు పైభాగం వరకు వేసేవారు. మనదేశంలో తయారయ్యే సిరాకు అంతర్జాతీయంగా చాలా డిమాండ్ ఉంది. ఇక్కడ జరిగే రాష్ట్రాల ఎన్నికలకు సరఫరా చేయడంతో పాటు 1976 నుంచి మొత్తం 29 దేశాలకు ఇండియా నుంచే ఎగుమతి అవుతోంది. ఇండోనేషియా, లెబనాన్, అల్జీరియా, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, నేపాల్, మయన్మార్, ఇరాక్, శ్రీలంక, సిరియా, టర్కీ, ఈజిప్టు, సూడాన్ తదితర దేశాల్లో ఎన్నికల సమయంలో ఈ సిరాను వినియోగిస్తున్నారు. హైదరాబాద్‌లోనూ సిరా ఇంకును తయారు చేస్తారు. నగంరోలని రాయుడు ల్యాబరేటరీస్‌లోనూ ఎన్నికల సిరా ఇంకు తయారవుతోంది. ఈ ఇంక్‌ను స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పిల్లలకు పోలియో డ్రాప్స్ వేసే సమయంలో గుర్తు పెట్టేందుకు యూజ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో తయారయ్యే సిరా కూడా ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతోంది. చాలా వరకు ఆఫ్రికన్ దేశాలకు హైదరాబాద్ నుంచే ఇంక్ సరఫరా అవుతుంది. ఇక తెలంగాణలో రేపు (నవంబర్ 30న) జరగనున్న ఎన్నికలకు సుమారు 2 లక్షలకు పైగా సిరా బాటిళు సిద్ధం చేసినట్లు తెలిసింది.

# ఎగ్జిట్ పోల్స్ వెనుకున్న మతలబు

- ఎందుకు ? ఎప్పుడు? ఎలా? ఆసక్తికర విషయాలు
- ఎగ్జిట్ పోల్ అంటే ఏంటి ?
- వాటిని ఎవరు, ఎలా నిర్వహిస్తారో తెలుసా?
- ఎగ్జిట్ పోల్స్ ఎప్పుడు వస్తాయెా తెలుసా.?

**(ప్రజాప్రశ్న ప్రత్యేకం)**




తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేడు జరగనుంది. సాధారణంగా ఎన్నికలు పూర్తయిన వెంటనే అందరి దృష్టి ఎగ్జిట్ పోల్స్ వైపు మళ్లుతుంది. ఎలక్షన్లకు ముందు సర్వేలు హడావిడి చేస్తే పోలింగ్ ముగిశాక ఎగ్జిట్ పోల్స్ సందడి చేస్తాయి. ఓటర్లు ఎవరికి పట్టం కట్టారు.. విజయం ఎవరిని వరించనుంది అధికారంలోకి ఎవరొస్తారు ఇలాంటి ప్రశ్నల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ గురించి అందరూ ఆసక్తికరంగా ఎదురు చూస్తారు. ఈ క్రమంలో అసలు ఎగ్జిట్ పోల్స్ అంటే ఏంటి? వాటిని ఎలా నిర్వహిస్తారు ? ఎగ్జిట్ పోల్స్ కచ్చితత్వం ఎంత ? అనే విషయాల గురించి తెలుసుకుందాం.

### ఎగ్జిట్ పోల్స్ అంటే ?

ఎన్నికల్లో భాగంగా కొన్ని మీడియా సంస్థలతో పాటు మరికొన్ని ప్రత్యేక సంస్థలు ప్రిపోల్స్, ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తుంటాయి. ప్రిపోల్స్‌ను పోలింగ్ జరగటానికంటే ముందు నిర్వహిస్తారు. ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు, పొత్తులు ఉంటాయో లేదో తేలక ముందు, సీట్ల సర్దుబాటుపై స్పష్టత రాకముందు, పార్టీలు/కూటములు అభ్యర్థులను ప్రకటించక ముందు, పోలింగ్ తేదీకి చాలా రోజుల ముందు, లేదా పోలింగ్ తేదీ సమీపించినప్పుడు నియోజకవర్గాల వారీగా కొంతమంది ఓటర్లను ర్యాండమ్‌గా సెలెక్ట్ చేసుకుని ప్రిపోల్స్ నిర్వహిస్తారు. నియోజకవర్గ ఓటర్లతో మాట్లాడి ఏ పార్టీకి విన్నింగ్ ఛాన్స్ ఉందనే విషయాన్ని సేకరించి పోల్ రిజల్ట్ వెల్లడిస్తారు. ఎగ్జిట్ పోల్స్ అలా కాదు. పోలింగ్ రోజే ఓటరు మనోగతం తెలుసుకుంటూ సర్వే నిర్వహిస్తారు.

### ఎగ్జిట్ పోల్స్ ఎలా నిర్వహిస్తారు?

ఓటింగ్ జరిగేటప్పుడు ఎగ్జిట్ పోల్ నిర్వహిస్తారు. సెలెక్ట్ చేసిన పోలింగ్ కేంద్రాలకు ఆయా సంస్థల ప్రతినిధులను పంపి ఎక్కువమంది ఏ పార్టీకి ఓటు వేస్తారో ఒక అంచనాకు వస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సేకరించిన సమాచారంతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయెా ఓ అంచనాకు వస్తారు. ప్రిపోల్ సర్వేలో ఎవరిని ప్రశ్నించాలనేది నిర్వాహకులు ముందే నిర్ణయించుకుంటారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, యువత, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, కులం, మతం, పేదలు, మధ్యతరగతి ఇలా వివిధ వర్గాల వారీగా ఓటర్లను ఎంచుకొని సర్వే చేస్తారు. కానీ ఎగ్జిట్‌పోల్‌లో అలా కాదు. పోలింగ్ రోజే ఓటింగ్‌లో పాల్గొన్నవారినే ప్రశ్నించి సమాచారం సేకరిస్తారు.

### ఎగ్జిట్ పోల్స్ కచ్చితత్వం ఎంత ?

ప్రిపోల్ సర్వేలతో పోలిస్తే ఎగ్జిట్ పోల్స్‌లో కచ్చితత్వానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎగ్జిట్ పోల్ అంచనాలు రిజల్ట్‌కు దాదాపు దగ్గరగా ఉంటాయి. పోలింగ్ ఉదయం నుంచి సాయంత్రం వరకు జరుగుతుంది. ఎగ్జిట్ పోల్ నిర్వాహకులు దాదాపు అన్ని వర్గాల ఓటర్లు కవర్ అయ్యేలా వేర్వేరు సమయాల్లో ఓటర్ల స్పందనను తెలుసుకుంటారు. కానీ ఈ ప్రక్రియను ఎంత ఎక్కువ మంది పకడ్బందీగా, విస్తృతంగా నిర్వహిస్తేనే కచ్చితమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

### ఎగ్జిట్ పోల్స్ ఎప్పుడు విడుదలవుతాయి?

ప్రస్తుతం 5 రాష్ట్రాల ఎన్నికల జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలకు పలు విడతల్లో పోలింగ్ జరగ్గా తెలంగాణకు నేడు పోలింగ్ జరగనుండగా పోలింగ్ ఉదయం 7 నుంచి 5 గంటల వరకు సాగనుంది. పోలింగ్ ముగిసిన గంట తర్వాత అంటే సాయంత్రం 6 గంటలకు ఆయా సంస్థలు ఎగ్జిట్ పోల్ ఫలితాలు విడుదల చేస్తాయి.

# జపాన్ సముద్రంలో కుప్పకూలిన అమెరికా సైనిక విమానం: ఇద్దరు మృతి



**టోక్యో :** అమెరికా దేశానికి చెందిన ఓ సైనిక విమానం జపాన్ సముద్రంలో కుప్పకూలింది. యకుషిమా దీవి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ఆరుగురు సైనిక సిబ్బంది ఉన్నారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సముద్రంలో స్పృహతప్పి కనిపించిన ఒక వ్యక్తిని జపాన్ కోస్ట్‌గార్డు సిబ్బంది హుటాహుటిన యకుషిమాలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను మృతిచెందాడు. ఎయిర్‌క్రాఫ్ట్‌లోని మిగతా ఐదుగురికి సంబంధించిన సమాచారం తెలియాల్సి ఉంది.కాగా, ప్రమాదం సంగతిని జపాన్ కోస్ట్ గార్డ్ ధ్రువీకరించింది. జపాన్ స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.47 గంటల సమయంలో సముద్రంలో ఓ విమానం కుప్పకూలినట్లు యకుషిమాకు చెందిన మత్స్యకారులు గుర్తించారు. వెంటనే వారు స్థానిక కోస్ట్‌గార్డ్‌కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన కోస్ట్ గార్డ్ రెస్క్యూ టీమ్స్ ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాయి. కాగా, విమానం ఎడమ ఇంజిన్ మండిపోతూ సముద్రంలో పడిపోయిందని స్థానికులు మీడియాకు వెల్లడించారు. ఈ ప్రమాదంపై అమెరికా సాయుధ బలగాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.ప్రమాదానికి గురైన ఓస్ప్రే ఎయిర్‌క్రాఫ్ట్ అమెరికా సైన్యానికి చెందిన ప్రత్యేకమైన విమానం. ఇది హెలికాప్టర్‌గా, విమానంగా పనిచేస్తుంది. ఈ ఏడాది ఆగస్టులో కూడా అమెరికా మెరైన్ విభాగానికి చెందిన రెండు ఓస్ప్రే విమానాలు డార్విన్ నుంచి 80 కిలోమీటర్ల దూరంలోని తివి ద్వీపానికి బయల్దేరాయి. వీటిల్లో ఒకటి కూలిపోయింది. ఇప్పటికే ఈ రకం విమానాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయి. 2022లో కూడా ఈ రకం విమానం కూలి ఐదుగురు సైనిక సిబ్బంది చనిపోయారు. అదే ఏడాది నాటో శిక్షణ సమయంలో నార్వేలో మరొకటి కూలిపోయి నలుగురు చనిపోయారు. 2000 సంవత్సరం నుంచి ఇప్పటివరకు దాదాపు 12 విమానాలు కూలిపోయాయి.

# ఉపాధి పనులు కల్పించి... వలసలను అరికట్టాలి

**తుగ్గలి** మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జాతీయ ఉపాధి పనులు కల్పించి,వలసలను అరికట్టి,ఫేస్ యాప్ ను రద్దు చేయాలని కోరుతూ బుధవారం వ్యవసాయ కార్మిక సంఘము నాయకులు ఎంపీడీఓ సావిత్రి కు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘము మండల కార్యదర్శి శ్రీరాములు,రైతు సంఘము నాయకులు రంగరాజు మాట్లాడుతూ ప్రతి కూలికి 200 రోజులు పని దినాలను కల్పించాలని,రోజు వేతనం కేరళలో మాదిరిగా రు.600 ఇవ్వాలని,తుగ్గలి మండలంలోని అన్ని గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు ఉద్యోగులు మాదిరిగా ఏర్పాటు చేసిన ఫేస్ యాప్ ను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉపాధి పనులు లేకపోవడంతో చాలా మంది కూలీలు బ్రతుకు దెరువు కోసం సూదుర ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతుంది అన్నారు.ఎప్పటికయినా ప్రభుత్వం స్పందించి కూలీల డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘము నాయకులు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సినీ హీరో శ్రీకాంత్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీమాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని సినీ హీరో శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ,బాలానగర్ సమీపంలో అదునతన సౌకర్యాలతో వీకెండ్ హోమ్స్ నిర్మిస్తున్నారని అయన తెలిపారు.25ఎకరాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వీకెండ్ హోమ్స్ అద్భుతంగా ఉన్నాయన్నారు.అందులో మొట్టమొదటి వీకెండ్ హోమ్ తాను కొనుగోలు చేసానన్నారు.భవిష్యత్ లో వీకెండ్ హోమ్స్ కు మంచి డిమాండ్ ఉంటుందని,శ్రీమాన్ ఇన్‌ఫ్రా మరింత ముందుకు వెళ్లాలని అయన కోరారు.శ్రీమాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఎండీ వేజెండ్ల శివరాం ప్రసాద్ మాట్లాడుతూ, బాలానగర్ సమీపంలో అగ్రహారం పొట్లపల్లి దగ్గర 25ఎకరాలలో అద్భుతమైన రీతిలో ఇంటిగ్రేటెడ్ వీకెండ్ హోమ్స్ నిర్మిస్తున్నామని తెలిపారు.వరల్డ్ క్లాస్ ఏమినిటీస్ తో ఎక్కడ లేని విధంగా నిర్మిస్తున్నామని అన్నారు.రాబోయే రోజుల్లో 3వేల ఎకరాలు 30వేల కోట్ల టర్నవర్ తో సాధిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ వేజెండ్ల శివరాం ప్రసాద్,మేనేజింగ్ డైరెక్టర్ నాతాని చంద్రశేఖర్, డైరెక్టర్ నాతాని కిరణ్ కుమార్,మార్కెటింగ్ డైరెక్టర్స్, మార్కెటింగ్ అసోసియేట్స్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**-శేరిలింగంపల్లి అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కెమెరాలు సిద్ధం**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 732, 438 మంది ఓటర్లు ఉండగా వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు 638 బూతులను సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల విధుల్లో మొత్తం 4600 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో 670 మంది ప్రీ సైడింగ్ అధికారులు, 2900 మంది ఏపీఓలు విధులు నిర్వహిస్తున్నారు. 1278 బ్యాలెట్ యూనిట్లు ఉండగా, 638 ఈవీఎంలు అందుబాటులో ఉండనున్నట్లు ఆర్ ఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ బయట వీడియోలు కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి బుధవారం గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో అధికారులు సామాగ్రిని పంపిణీ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ప్రతి పోలింగ్ బూత్ ను వెబ్ కాస్టింగ్ ద్వారా గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఎన్నికల పరిశీలికులు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు.

## ఇద్దరు ఉద్యోగులు సస్పెండ్

**గ్రామం లో నీటి సరఫరా చేసేఉద్యోగి,అటెండర్ సస్పెండ్**

**జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ రాజర్షి షా**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 - ఎన్నికలలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ కేంద్ర / రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ రాజర్షి షా అన్నారు .కూల్చారం మండల%శీ% లోని, పైతరా గ్రామం లో గ్రామ%శీ% లో నీటి సరఫరా చేసే ఉద్యోగి బట్ట జీవయ్య. ఎన్నికల నియమావళి కి విరుద్ధం గా రాజకీయ పార్టీలో చేరి ప్రచారం చేస్తూ విధులను నిర్లక్ష్యం చేశాడని %జ%- విజిల్ ఆప్ లో పిర్యాదు అందింది, వచ్చిన పిర్యాదు పై ఉన్నత శాఖల అధికారులు విచారణ చేయగా విచారణ లో వచ్చిన పిర్యాదు నిజమేనని తేలడం తో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు .మసాయిపేట లోని పశు సంవర్ధక శాఖ లోని ప్రాథమిక కేంద్రం లో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న కె . విద్య సాగర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా గ్రామం లో రాజకీయ పార్టీ నిర్వహిస్తున్న ప్రచారం లో ఖండువ తో ప్రచారం చేశారని ,వీడియో రికార్డ్ తో పిర్యాదు చేశారు. వివిధ శాఖ అధికారులతో నిర్ధారణ చేయగా ,నిర్ధారణలో ఎన్నికల నియమావళి 2023 నియమావళి ఉల్లంఘించినట్లు రుజువైనందున సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు , రాజకీయ ప్రచారాలలో పాల్గొనకూడదని, ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే సి సి ఏ రూల్ , ఎన్నికల నియమావళి ప్రకారంచర్యలు తీసుకోవలసివస్తుందని బుదవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో పక్టంది ఏర్పాట్లు

**జిల్లా సాధారణ పరిశీలకులు పృథ్వీ రాజ్ బీపీ**

**,జిల్లా పోలీస్ పరిశీలకులు సంజయ్ కుమార్ తుకారాం**

**జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాజర్షి షా**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పోలింగ్ అధికారులు ఈ.వి.ఏం. యంత్రాలను, పోలింగ్ మెటీరియల్ ను చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకుని, తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. బుధవారం మెదక్ , నర్సాపూర్ నియోజక వర్గాలలో ని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సాధారణ పరిశీలకులు , పోలీస్ పరిశీలకులు , జిల్లా



ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా తో పరిశీలించి పోలింగ్ సిబ్బందికి, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లి ప్రతి బస్సుకు జి.పై.ఎస్. ట్రాకింగ్ ఏర్పాటు చేశామని, తిరిగి రిసిప్షన్ కేంద్రాలకు వచ్చిన తరువాత క్లోజ్డ్ కంటైనెర్ ల ద్వారా స్ట్రాంగ్ రూమ్ లకు జి.పి .ఎస్. ట్రాకింగ్ ద్వారా తరలిస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితులలోను తమకు కేటాయించిన కేంద్రాలలోనే బస చేయాలని, ఓటు గోప్యతకనుగుణంగా పోలింగ్ కేంద్రంలో కంపార్ట్మెంట్, సిబ్బంది ఏజెంట్లు కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైన ఫారాలను సిద్ధం చేసుకొని ఉదయం 5. 30 గంటలకు పోలింగ్ ఏజెంట్ ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని సూచించారు,.పోలింగ్ కు సంబంధించి ఓటింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ ఎటువంటి చిన్న సంఘటన దృష్టికి వచ్చినా వెంటనే తెలపాలన్నారు. అనంతరం కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈసారి ప్రతి టేబుల్ దగ్గర ఓట్ల లెక్కింపును సి.సి.కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, కౌంటింగ్ హాల్ లో రౌండ్ వారీగా ఫలితాలను రిటర్నింగ్ అధికారి ప్రకటించేలా చూడాలని,పోలింగ్ ఏజెంట్ లకు తగు వసతులు కల్పించాలన్నారు.ప్రతి నియోజక వర్గానికి సంబంధించి రౌండ్ వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు ఇక్కడ ఏర్పాటు చేసున్న మీడియా కేంద్రంలో పాత్రికేయులకు అందించేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు, రమేష్ ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ దిశగా స్వతంత్ర గంగపుత్రులు

**- ఉద్యోగాల కోసం ఒకరు, యువత కోసం మరొకరు**

**- పార్టీలకు గంగపుత్రుల బలం తెలియాలని పోటీ**

**- రాష్ట వ్యాప్తంగా బరిలోకి దిగిన పలువురు అభ్యర్థులు**



**కామారెడ్డి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గంగపుత్రులు పదుల సంఖ్యలో పోటీ చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో పలు సెగ్మెంట్లలో ఎన్నికల బరిలో నిలిచారు. నిరుద్యోగం పెంచిన బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్'ను ఓడిస్తామని, యువతకు ప్రాధాన్యం కావాలని గంగపుత్రులు అసెంబ్లీ



రేసులో నిలబడ్డారు. ఇదే సమయంలో పలు పార్టీలు టీఆర్ఎస్, శివసేన, బీఎస్పీ, బీసీవ పార్టీల తరఫున అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగారు.కామారెడ్డి, మంథని, మంచిర్యాల, ఆదిలాబాద్, సనత్ నగర్, అంబర్ పేట, పాలకుర్తి, నిజామాబాద్, గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట స్థానాల్లో పోటీ చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో సమాజం అంతా ఆగమైపోయిందని, తమను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతామంటున్నారు.

**అసెంబ్లీల వారీగా గంగపుత్రులు :**

**కామారెడ్డి :** మంగిళిపల్లి భార్గవి గంగపుత్ర - బేబి వాకర్

ఎర్రోళ్ల నరేశ్ గంగపుత్ర - డోలి

**మంథని :** రణవేణి లక్ష్మణ్ రావు - బెలూన్

**గజ్వేల్ :** రణవేణి లక్ష్మణ్ రావు - బెలూన్

**మంచిర్యాల :** సొల్ల సందీప్ గంగపుత్ర - రోడ్డు రోలర్

**నిజామాబాద్ :** పల్లికొండ నర్సయ్య గంగపుత్ర - ఏనుగు - బీఎస్పీ

**పాలకుర్తి :** సింగారం రవీందర్ గంగపుత్ర - ఏనుగు - బీఎస్పీ

**ఆదిలాబాద్ :** గుడిపల్లి జ్ఞానేష్ గంగపుత్ర - చెరుకు రైతు - బీసీవై పార్టీ

**అంబర్ పేట :** మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర - గ్యాస్ స్టవ్

ఆంధ్రపు సుదర్శన్ గంగపుత్ర -

**సనత్ నగర్ :** సారారపు శ్రీశైలం గంగపుత్ర - గ్యాస్ సిలిండర్

**సిరిసిల్ల :** గౌటి గణేష్ గంగపుత్ర

**సిద్దిపేట :** గౌటి మల్లేష్ గంగపుత్ర

# తెలంగాణ గంగపుత్రుల దారెటు.?

# -ఏ పార్టీ గెలిస్తే రాజ్యాధికారం

**- పోటీలో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ - మూడు పార్టీల మధ్యే ప్రభుత్వం ఏర్పాటు**

**- గంగపుత్రులకు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చిన బీఆర్ఎస్, బీజేపీ - కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పదవి ఇస్తామన్న రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గంగపుత్రులంటే చేపలు పట్టే సనాతన సాంప్రదాయకమైన సామాజిక వర్గం. చేపలు పట్టడం, వ్యవసాయం చేయడం వీరి వృత్తి.

### గంగపుత్రులు భారీ జనాభా..

బీసీలుగా కొనసాగుతున్న గంగపుత్రులు రాష్ట్రంలో 20-25 లక్షల మంది జనాభా కలిగి ఉన్నారు. ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే దాదాపుగా 5 లక్షలకుపైగా గంగపుత్రులు ఉన్నారు. వీరిలో 4 లక్షలకుపైగా ఓటర్లు గ్రేటర్ సిటీలోనే ఉన్నారు.

### అత్యధిక స్థానాల్లో త్రిముఖ పోటీ..

అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. దీంతో రాష్ట్రంలోని అత్యధిక స్థానాల్లో త్రిముఖ పోరు నెలకొంది. అధికార బీజేపీ, కేంద్రంలోని బీజేపీ, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ మధ్యే పోటీ ఉండనుంది. దీంతో బీసీ సామాజిక వర్గాల్లో బలమైన కులాల్లో ఒకటిగా ఉన్న మత్స్యకార వర్గం గంగపుత్రులు ఎటు వైపు పయనించనున్నారు. ఏ పార్టీకి మద్ధతు ఇవ్వనున్నారనేది ఆసక్తికరంగా మారింది.

బీఆర్ఎస్ పార్టీ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మూడోసారి బరిలో నిలిచారు. ఈ మేరకు హ్యాట్రిక్ గులాబీ అభ్యర్థిగా పేరు గాంచారు. మరోవైపు ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పూస రాజును బీజేపీ తన అభ్యర్థిగా ప్రకటించింది. ఇక కాంగ్రెస్ మాత్రం గోషామహల్ అసెంబ్లీ నుంచి మెట్టు సాయి కుమార్ టిక్కెట్'ను ఇతరులకు కేటాయించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో గంగపుత్రులకు కీలక రాష్ట్ర స్థాయి పదవి ఇస్తామని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**తెలంగాణలో రాజకీయ పార్టీలు..**

### బీఆర్ఎస్..

2014లో నీళ్లు, నిధులు, నియమకాలు పేరిట ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చొరవతో సిద్ధించిన తెలంగాణలో తొలి సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. 2018లో ముందస్తు ఎన్నికల్లో భాగంగా మరోసారి టీఆర్ఎస్ పార్టీ పేరిట గెలిచిన కేసీఆర్, ప్రస్తుతం బీఆర్ఎస్ పేరుతో మూడోసారి పోటీలో నిలిచారు. ఈసారి కూడా తన పార్టీనే గెలిపించాలని కోరుతున్నారు.

**బీఆర్ఎస్ ముఖ్యమంత్రి అభ్యర్థి - కేసీఆర్ - వెలమ - ఓసీ**

### కాంగ్రెస్..

ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్'కు పేరుంది. 2014లో




ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో రెండుసార్లు ప్రధాన ప్రతిపక్ష పార్టీగానే మిగిలిపోయింది. రెండుసార్లు అధికారానికి దూరమైంది.

దీంతో 2023లో అధికారంలోకి రావాలని, తద్వారా తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చుతామని ఇప్పటికే ఆ పార్టీ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే హామీలు ఇచ్చారు.

**కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థి - రేవంత్ రెడ్డి - రెడ్డి - ఓసీ**

### బీజేపీ..

గత పదేళ్లుగా దేశాన్ని నడిపిస్తున్న పార్టీగా బీజేపీ తెలంగాణలో సొంతంగా ఇమేజ్ అంతకంతకూ పెరుగుతోంది. గత 5 ఏళ్లలో బీజేపీ తెలంగాణలో అనూహ్యంగా పుంజుకుంది. జీహెచ్ఎంసీ ఎన్నికలు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. ప్రస్తుతం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, పార్టీ ప్రెసిడెంట్ జేపీ నడ్డా సహా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ తెలంగాణలో విస్తృతంగా పర్యటించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రాన్ని సౌభాగ్య తెలంగాణగా మారుస్తామని హామి ఇచ్చింది. ఈసారి తమ పార్టీ సీఎం అభ్యర్థిగా బీసీ వ్యక్తినే నియమిస్తామన్నారు.

### బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి - బీసీ

అన్ని పార్టీల మేనిఫెస్టోను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, గంగపుత్రులకు మేలు చేసే పార్టీనే అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని గంగపుత్ర రాష్ట్ర, జాతీయ స్థాయి కుల సంఘాలు కోరుతున్నాయి.



### గంగపుత్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి..

ఈ మేరకు జాగ్రత్తగా ఆలోచించి, మంచి నిర్ణయంతో మెరుగైన భవిష్యత్ కోసం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా వినియోగించుకోవాలని సూచిస్తున్నాయి. కొత్త ఓటర్లు, యువత, మహిళలు, వృద్ధులు అంతా ఓటు హక్కును వినియోగించుకుని మెరుగైన ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో పాలుపంచుకోవాలని స్పష్టం చేశాయి

ప్రజాప్రశ్న



# కోడి కత్తిలో కుట్రలేదు

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయ సంచలనానికి కేరాఫ్‌గా మారిన కోడికత్తి దాడి కేసులో ఎలాంటి కుట్ర కోణం లేదని ఎన్‌ఐఏ మరోసారి తేల్చి చెప్పింది. హైకోర్టు సింగిల్ జడ్జి ముందు వాదనలు వినిపించిన ఎన్‌ఐఏ... ఈ కేసులో శ్రీనివాసరావు తప్ప వేరే వారి పాత్ర లేదని స్పష్టం చేసింది. ఎన్‌ఐఏ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఇద్దరు జడ్జిలతో కూడిన బెంచ్ విచారణ జరపాలని అభిప్రాయపడింది. కోడికత్తి దాడి కేసులో మరింత లోతైన దర్యాప్తు కావాలని సీఎం జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ముందు ఎన్‌ఐఏ వాదనలు వినిపించింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎన్‌ఐఏ తరుపు న్యాయవాదులు... ఈ కేసులో శ్రీనివాసరావు తప్ప వేరే వ్యక్తి గానీ, పార్టీ ఉన్నట్టు సాక్ష్యాలు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. ఏ విషయాన్ని వదలకుండా క్షుణ్ణంగా దర్యాప్తు చేసినట్టు కోర్టుకు వివరించారు. ఇందులో ఎలాంటి కుట్రకోణం లేదని మరోసారి పునరుద్ఘాటించారు.పరిగణలోకి తీసుకొని జగన్ వేసిన పిటిషన్ కొట్టేయాలని అభ్యర్థించింది ఎన్‌ఐఏ. గతంలో విజయవాడ ఎన్‌ఐఏ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్న స్టేను కూడా ఎత్తేయాలని కోరింది. డివిజన్ బెంచ్ వద్ద విచారణకు వచ్చేలా రిజిస్ట్రీని ఆదేశించాలని పేర్కొంది. కోడి కత్తి కేసులో ఎలాంటి కుట్ర కోణం లేదని చెబుతున్నప్పటికీ సీఎం జగన్ మాత్రం ఇందులో కుట్ర ఉందంటూ న్యాయపోరాటం చేస్తున్నారు. లోతైనా దర్యాప్తు కోసం ఇప్పటికే ఎన్‌ఐఏ కోర్టును ఆశ్రయించారు.

అక్కడ ఆ పిటిషన్‌ను జులై 25న కోర్టు కొట్టేసింది. దీంతో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్‌జడ్జి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి... ఎన్‌ఐఏ కోర్టు ఆదేశాలపై స్టే విధించారు. విచారమ ఎనిమిది వారాల పాటు స్టే విధించారు.

# పీక్స్‌కు చేరిన ప్రలోభాలు...

**హైదరాబాద్ :** ఓటును నోటుతో కొనే పర్వం పతాకస్థాయిలో చేరుతోంది. నడి బజారులో ఓటనే వజ్రాయుధాన్ని చిల్లర పైసలకు కొనే సామదాన దండోపాయం భీకరంగా సాగుతోంది. నోట్ల కట్టలతో ఐదేళ్ల ప్రజల భవిష్యత్తును తాకట్టుపెట్టే బేరం రంజుగా జరుగుతోంది. ఏ ఒక్క ఓటునూ వదులుకోవడానికి సిద్ధంగాలేని అభ్యర్థులు ధనాన్ని వెదజల్లేందుకు వెనకాడ్డం లేదు. పోటాపోటీ రాజకీయంలో ప్రతీ ఓటు కీలకమైనదని భావిస్తున్న అభ్యర్థులు.. ఏ చిన్న అవకాశాన్నీ మిస్ చేసుకోవడానికి రెడీగా లేరు. వచ్చే ఐదేళ్ల కాలానికి కీలకమైన ఈ రెండు రోజుల్లో ప్రతీ క్షణాన్ని ఎంతో విలువైనదిగా లెక్కకడుతూ ఓటుకు నోటు చొప్పునా కొనేస్తున్నారు. అలా ప్రచారపర్వం ముగిసిందో లేదో నోట్ల సంచులు, ఓటర్ల జాబితాను వెంటబెట్టుకుని ఇల్లిళ్లు తిరగడం మొదలుపెట్టారు.కులసంఘాలు, మహిళా సంఘాలను ఆకట్టుకునేందుకు అన్ని మార్గాలనూ అన్వేషిస్తున్నారు. డబ్బు, మద్యం, మాంసం, బంగారం ఇలా వారు ఏది కోరితే వాటిని ఇచ్చేందుకు డబ్బులు వెదజల్లుతున్నారు. గంపగుత్తగా ఓట్లు వేయించుకునేలా కుల సంఘాలపై కాసుల వల కురిపిస్తున్నారు. ఓటర్ల సంఖ్యను బట్టి సింగిల్ పేమెంట్ తో సెటిల్మెంట్ చేసుకునేందుకు సై అంటే సై అంటున్నారు. పంపకాల సమయంలో పోలీసులు, ఇతర ఎన్నికల పర్యవేక్షణ అధికారులకు చిక్కకుండా ఉండేందకు పకబ్బందీ ఏర్పాట్లు సెట్ చేసుకుంటున్నాయి.మేడ్చల్ జిల్లా చెంగిచర్ల క్రాస్ రోడ్ దగ్గర ఓ కారులో పెద్ద ఎత్తున డబ్బు సంచులు లభ్యమయ్యాయి. బీఆర్ఎస్ నేతలు.. కారులో డబ్బులు తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో.. కాంగ్రెస్ నాయకులు కారును అడ్డగించారు. కారులో 5 వందలు, 2 వందల నోట్ల కట్టలు ఉన్న బ్యాగులు గుర్తించారు. కారులో ఉన్న వ్యక్తి గురించి ఆరా తీయగా.. సీఐ అంజిత్ రావు పేరుతో ఉన్న ఐడీ కార్డు లభ్యమైంది. పోలీసు అయ్యి ఉండి బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచుతున్నారన్న కోపంతో.. సీఐ అంజిత్‌రావుపై దాడి చేశారు కాంగ్రెస్ నేతలు. వెంటనే సమాచారం తెలుసుకుని అక్కడికి చేరుకున్న ఎన్నికల అధికారులు.. డబ్బును, కారును స్వాధీనం చేసుకున్నారు. అంజిత్‌రావు వరంగల్ అర్బన్ సీఐగా చెబుతున్నారు. దొరికిన డబ్బు మంత్రి మల్లారెడ్డికి చెందినదిగా ఆరోపిస్తున్నారు కాంగ్రెస్ నేతలు.అన్ని చోట్లా 144 సెక్షన్ అమల్లో ఉన్నా.. నేతలు, పార్టీల కార్యకర్తలు క్యాష్ కొట్టు.. ఓటు పట్టు అన్నట్టుగా పావులు కదుపుతున్నారు. ఇక ఓటర్లను మద్యం మత్తులో నింపేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాపులు బంద్ అయ్యాయి. సీ విజిల్ ద్వారా ఎవరు ఫిర్యాదు చేసినా, వెంటనే యాక్షన్ తీసుకుంటున్నామని ఈసీ చెబుతోంది! ప్రలోభాలకు గురిచేసినా, డబ్బు, మద్యం, ఇతరాత్ర ఏమైనా ఉంటే నిర్భయంగా కంప్లయింట్ చేయవచ్చని ఎన్నికల కమిషన్ కోరుతోంది! డబ్బు, మద్యం పంపిణిపై ఈసీ గట్టి నిఘా పెట్టింది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వాహనాల తనిఖీ ముమ్మరంగా సాగుతోంది. సరిహద్దుల్లో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టారు. ఫోర్ వీలర్, టూ వీలర్ తేడా లేకుండా తనిఖీ చేస్తున్నారు. ఈసీ నిబంధనల మేరకు నాన్ లోకల్స్, నియోజకవర్గానికి చెందని నేతలు వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో డబ్బులు పంచుతున్నారంటూ ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేశారు బండి సంజయ్. అటు గోషామహల్ లోనూ రాజాసింగ్ ఇలాంటి ఆరోపణలే చేశారు.అన్ని పార్టీలకూ సైలెంట్ డే రోజు కీలకంగా మారనుంది. ఓటర్ మూడ్‌ను బట్టి అన్ని పార్టీలు పోల్ మే మేనేజ్‌మెంట్‌పై దృష్టిపెట్టాయి. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే చాలా మంది నేతలు పంపకాలపై దృష్టిపెట్టారు. దీంతో నోట్ల కట్టలు దొడ్డిదారి పట్టాయి. ఇప్పటికే పోలీస్, ఐటీ, ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో 720 కోట్లకు పైగా నగదు పట్టుబడింది. ఎక్కడికక్కడ నగదు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రయత్నం చేశారు. అయినా? సోదాల్లో గుట్టలు గుట్టలుగా నగదు పట్టుబడుతోంది. తనిఖీల్లో తెలంగాణవ్యాప్తంగా 720కోట్లకు పైగా నగదు పట్టుకున్నారంటేనే ఏ స్థాయిలో డబ్బులు సమకూర్చుకున్నారో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా.. 125కోట్ల మద్యం, 40కోట్ల డ్రగ్స్, 186కోట్ల మెటల్స్, 84కోట్లు ఉచిత బహుమతులను సీజ్ అధికారులు సీజ్ చేశారు. అసలే ఇవాళ సైలెంట్ డే.. రేపు పోలింగ్ కావడంతో.. ఇంకా ఎక్కువగా పంపకాలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న పోలీసులు.. రాష్ట్ర వ్యాప్తంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సరిహద్దుల్లో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టారు. ఫోర్ వీలర్, టూ వీలర్ తేడా లేకుండా తనిఖీ చేస్తున్నారు. దీంతో.. 24 గంటల వ్యవధిలో సుమారు 20 కోట్ల నగదు పట్టుబడింది. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం. దాన్ని సంతలో సరుకులా అమ్ముకోవద్దని చెబుతున్నారు సామాజిక వేత్తలు. ఐదేళ్లకోసారి వచ్చే ఓటనే అస్త్రాన్ని నోటుతో వదులుకోవద్దని సూచిస్తున్నారు. ఇప్పుడు వెయ్యి, రెండు వేలు, ఐదు వేలకో ఓటును అమ్ముకుంటే ఐదేళ్లూ దోచుకుంటారని.. అప్పుడు వారిని నిలదీసే నైతిక హక్కును కోల్పోతారని అంటున్నారు. మన విలువైన ఓటును సారా చుక్కకు, మాంసపు ముక్కకు, కాసుల నోటుకు అమ్ముకోవద్దని సూచిస్తున్నారు.

# చంద్రబాబు పర్యటన ఆపాలని జగన్ కుట్ర

**జగ్గయ్యపేట** 99 శాతం హామీలు అమలు చేశానంటున్న జగన్మోహన్ రెడ్డి, లక్షల కోట్ల కుంభకోణాలు చేయకుంటే చంద్రబాబు ప్రజా పర్యటనలను అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ప్రశ్నించారు.??సెప్టెంబర్ తొమ్మిదో తారీఖున ఈనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరెస్టు చేసింది మనం చూసాం, ఎందుకు ఇది అంటే మొదటినుంచి చంద్రబాబు గారు ప్రజల్లోకి వెళుతుంటే ప్రజలు తండోపతండాలుగా వస్తున్న పరిస్థితుల్లో ఏదిఏమైనా సరే ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వెయ్యాలనే ఒక దుర్మార్గపు ఆలోచనతో చంద్రబాబు ని అరెస్టు చేశారు, 52 రోజులు పాటు నిర్బంధంలో ఉంచారని అన్నారు. పూర్తి బెయిల్ మీద ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో బెయిల్ రావడం తడవుగా కేవలం 12 గంటల్లోనే మళ్లీ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేశారు, ఆ అప్పీల్ నిన్న బెంచ్ మీదకు రావడం మనం చూసాం, సుప్రీంకోర్టులో వారి వాదనను చూస్తే ఎంత తాపత్రయపడ్డారంటే చంద్రబాబు గారిని బెయిల్ మీద విచారించాలని అడిగితే బెంచ్ ఇది క్వాష్ పిటిషన్ ఉంది కాబట్టి దానిమీద తీర్పు వచ్చిన తర్వాత చెబుతామంటే అప్పటిదాకా రాజకీయ కళాపాలను బయటకి ప్రజల్లోకి వెళ్లకుండా మరి ఆర్డర్స్ ఇవ్వాలని కోరటం ఇది ఎంతటి దుర్మార్గపు ఎత్తుగడ, ఇంకా చంద్రబాబు గారిని ప్రజల్లోకి వెళ్లకుండా చేయాలని వారి ప్రయత్నమే మనకు కనబడుతుంది దాన్ని సాక్షి మీడియా వక్రీకరించి బయటకు ప్రచారం చేశారని అన్నారు. బెయిల్ రద్దు వెంటనే విచారణ చేయాలని సిఐడి వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది, చంద్రబాబు రాజకీయ కలాపాలకు సుప్రీంకోర్టు ఎలాంటి ఆంక్షలు విధించలేదు, నిజంగా మంచి చేసుంటే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ని ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు అని ప్రశ్నించారు, అబద్ధపు ప్రచారాలను ఎందుకు సాక్షి మీడియాలో చేస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు పబ్లిక్ మీటింగ్స్ లో పాల్గొనకూడదని సుప్రీంకోర్టు చెప్పిందని నీలి మీడియా చెబుతుంది,సుప్రీంకోర్టు ఆంక్షలు పెట్టలేదనేది నిజం, స్కిల్ కేసులో మాత్రమే బయట మాట్లాడవద్దని చెప్పారు, సిఐడి కూడా మాట్లాడవద్దని చెప్పారు, చంద్రబాబు పర్యటన అడ్డుకోవడానికి జగన్ ఇంకా కుట్రలు చేస్తున్నాడు దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు

# షబ్బీర్ అలీ ఫామ్ హౌస్‌లో కర్నాటక ఎమ్మెల్యే

**కామారెడ్డి :** కామారెడ్డి నియోజకవర్గం బస్వాపూర్ గ్రామం వద్ద ఉన్న షబ్బీర్ అలీ ఫామ్ హౌస్ లో కర్ణాటక ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ వున్నట్లు బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఎన్నికల నిబంధనలనుకాంగ్రెస్ నాయకులు ఉల్లఘింస్తున్నారు. ఫామ్ హౌస్ కేంద్రంగా కాంగ్రెస్ కర్ణాటక నాన్ లోకల్ వ్యక్తులు ప్రలోభాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ ప్రాంతం నుంచి వదిలి వెళ్లాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని విమర్శించారు.

# తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్ జోరు

**హైదరాబాద్** గురువారం జరగనున్న తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్ దందా జోరుగా సాగుతోంది. ఇప్పటికే రూ. 2,500 కోట్లకుపైగా దాందా సాగినట్లు సమాచారం. గురువారం సాయంత్రం విడుదలయ్యే ఎగ్జిట్ పోల్స్ నుంచి ఫలితాలు వెలువడే డిసెంబర్ 3వ తేదీ వరకు బెట్టింగ్ దందా పది వేల రూపాయలు దాటినా ఆశ్చర్యం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. నెల క్రితమే ఏపీలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ ఎన్నికలపై బెట్టింగులు సాగుతున్నాయని రూ. వెయ్యికోట్ల దందా జరిగినట్లు అప్పట్లో వార్తలు వినిపించాయి. విజయవాడ, విశాఖపట్నం, ఏపీలోని పలు జిల్లాలతో సహ ఏపీ, ముంబై, ఢిల్లీ, కోల్కతతోపాటు దేశంలోని పలు ఇతర నగరాల నుంచి ఇది జరుగుతున్నట్లు తెలుస్తోంది.

# డిసెంబర్ 1వ తేదీన జనసేన విస్తృత స్థాయి సమావేశం

**అమరావతి** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశం డిసెంబర్ 1 న మధ్యాహ్నం మూడు గంటలకు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం జరగనుంది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ,పార్టీ పిఏసీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా, నగర అధ్యక్షులు, నియోజకవర్గాల బాధ్యులు, అనుబంధ విభాగాల ఛైర్మన్లు, వీర మహిళా విభాగం ప్రాంతీయ సమన్వయకర్తలు, అధికార ప్రతినిధులు పాల్గొంటారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే అంశంపై దిశానిర్దేశం చేయనున్నారు. జనసేన, టీడీపీ క్షేత్ర స్థాయిలో సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఓటర్ల జాబితాలు పరిశీలన తదితర విషయాలపై చర్చ జరగనుందని సమాచారంజ

# ఐఆర్ఆర్ కేసు విచారణ డిసెంబర్ 1కి వాయిదా

**హైదరాబాద్** రాజధాని ఐఆర్ఆర్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటీషన్ పై విచారణ గురువారం హైకోర్టులో జరిగింది.

. సీనియర్ న్యాయవాది నాగముత్తు చంద్రబాబు తరఫున ఇప్పటికే వాదనలు వినిపించారు. ఐఆర్ఆర్ మాస్టర్ ప్లాన్లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తదుపరి విచారణ డిసంబర్ 1 కి వాయిదా వేసింది.

# మునిసిపల్ భేటీలో అధికార పక్ష సభ్యులు వాకౌట్

పార్వతీపురం : పార్వతీపురం మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎజెండా చదువుతున్న సమయంలోనే కొంతమంది అధికార పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు సమావేశం మందిరం నుండి నుండి బయటికి వెళ్లిపోవడంతో సమావేశ మందిరంలో చర్చినాంశనీగా మారింది. సాధారణ సమావేశం ముగియకుండా,టేబుల్ జండా చర్చి కూడా జరగకుండా వెళ్లిపోవడంపై చైర్పర్సన్ అసంతృప్తి ప్రయత్నం చేసారు. నెలకొకసారి జరిగే సమావేశం నుండి కౌన్సిల్ సభ్యులు బయటకు వెళ్లిపోవడంపై మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి అసంతృప్తి వ్యక్తం చేశారు.అధికార పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులే ఇలా చేస్తే ఎలా అని ప్రశ్నించారు దీనికి కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ ఏ విషయం లోకూడా మీరు,అధికారులు మమ్ములను ఎక్కడ భాగస్వామ్యం చేస్తున్నారని సభ్యులు ఎదురు సమాధానం చెప్పారు.

# నారాయణ పిటిషన్లపై విచారణ డిసెంబర్ 1 కి వాయిదా

**అమరావతి** రాజధాని అమరావతిలో అసైన్డ్ భూముల వ్యవహారంలో మాజీ మంత్రి నారాయణ పిటిషన్ ల పై హైకోర్టులో విచారణ బుధవారం జరిగింది. మాజీ మంత్రి నారాయణ దాఖలు చేసిన ముందస్తుబెయిల్ , క్వాష్ పిటిషన్ ల పై నేడు వాదన కొనసాగంది. ఈ పిటిషన్లపై తదుపరి విచారణ డిసెంబర్ 11 కు కోర్టు వాయిదా వేసింది.

# బాబు నమ్మకం భవిష్యత్తు గ్యారెంటీ

**బద్వేలు** బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి బొజ్జ రోషన్న గోపవరం మండలంలో అరసువారిపల్లె, రేక లకుంట, మరియు బ్రాహ్మణపల్లి, నిరుద్ పల్లె.గ్రామాల్లోని ప్రజలను కలుసుకొని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాలను గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది

ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మామిడి సుధాకర్ రెడ్డి, పళ్లెం ఎల్లారెడ్డి, బుట్టి వెంకటరెడ్డి, ఎం సుబ్బారెడ్డి, ఎరుకల రెడ్డి, లగ్గా రమణయ్య, రత్తయ్య, మల్లెం కొండయ్య, సుధాకర్ యాదవ్, శ్రీనివాసులు, సాంబయ్య , కరుణాకర్ శెట్టి,మరియు దళిత నాయకులు అయినటువంటి, పెద్దన్న, సాంబయ్య, నారాయణ, వెంకటయ్య, మల్లికార్జున, సుబ్బరాయుడు, తదితరులు, మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. తదుపరి లగ్గా రమణయ్య కుటుంబాన్ని సందర్శించడం జరిగినది

# మాజీ మంత్రి దేవినేని ఉమా అరెస్ట్

**నందిగామ** ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో ఇసుక కుప్పలపై కూర్చుని నిరసన తెలుపుతున్న దేవినేని ఉమా చుట్టూ భారీ ఎత్తున పోలీసులు మోహరించి అరెస్టు చేశారు. ఇసుక దోపిడీని ఆపకుండా మమ్మల్ని అరెస్టు చేయడం ఏంటంటూ పోలీసులపై ఉమా మండిపడ్డారు. దోపిడీ చేస్తున్న వారిని అరెస్టు చేయమని అడిగితే ప్రశ్నిస్తున్న మా నోరు నొక్కాలని చూస్తున్నారని అయన ఆరోపించారు.

# కోలాహలంగా వన సమారాధన

**తాడేపల్లిగూడెం** బుధవారం స్థానిక చలువది వేణు గోపాల్ తోటలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం కార్తిక వన సమారాధన కోలాహలంగా జరిగింది. సభకు అధ్యక్షుడు సూరంపూడి వేంకట రమణ అధ్యక్షత వహించారు. విజ్ఞాన్ వికాస్ పబ్లిక్ స్కూల్ అధినేత గురువు హరిబాబు లక్ష్మీ సుజాత దంపతులు కార్తీక దామోదర పూజ చేశారు. మహిళా శిల్పి దేవికా రాణి ఉడయార్ సమారాధన ప్రారంభించారు.

త్యాగరాయ గానసభ అధ్యక్షుడు గరికపాటి బాపయ్య శర్మ, బిజెపి నాయకుడు కర్రి ప్రభాకర బాలాజీ, పి టి వెంకటేశ్వర్లు, దాసరి కాశీ విశ్వనాధం ఆత్మీయ అతిధులుగా విచ్చేసారు. ముత్యాల రాంబాబు భగవద్గీత పారాయణ చేశారు. కలిసిపూడి మృత్యుంజయ రావు, యడవల్లి కృష్ణ ప్రసాద్, మిరియాల గౌరీ ప్రసాద్ బృందం ' నర్తనశాల ' బుర్రకథ గానం చేశారు. పలువురు కళాకారులు చేసిన సినీ అనుకరణ నృత్యాలు ఆకట్టుకున్నాయి. మాసా బాబూ రావు, పొన్నాడ ప్రకాశ్, కూచి నాగేశ్వర రావు, ఇసరపు లక్ష్మీ సినీ సంగీత విభావరి నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీ కృష్ణ, కోశాధికారి మురళీ కృష్ణ, ఉపాధ్యక్షుడు ఏలూరి జగదీశ్, గౌరవాధ్యక్షురాలు కవురు శారద మాట్లాడారు.

# కాపుల మధ్య చిచ్చు పెడుతున్న టీడీపీ

**విజయవాడ** కాపుల మధ్య చిచ్చు పెట్టాలనే ఉద్దేశంతోనే టిడిపి నేతలు విమర్శలు చేస్తున్నారని విజయవాడ వైసిపి కార్పోరేటర్లు వాపోయారు. విజయవాడ భవానీపురం ఎన్టీఆర్ జిల్లా వైసిపి కార్యాలయంలో మాట్లాడుతూ చంద్రబాబు కాపు వ్యతిరేకి అని అన్నారు. తమకు చెందిన పచ్చ పత్రికల ద్వారా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు , మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కావాలనే టిడిపి నేతలు విమర్శలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు.

# ప్రమాద హెచ్చరికలు జారీ

**తిరుపతి** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తొట్టంబేడు మండలం లోని చిట్టతూరు నది వాగు వుప్పొంగింది. ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కోవనూరు వద్ద మరి కొంత సేపటికి ఉధృతి బాగా పెరిగే అవకాశం ఉంది. వాహనాలు అప్రమత్తంగా నడపాలని, నిర్లక్ష్యపు ప్రయాణం తగదని, నీటి ప్రవాహం బాగా తగ్గిన తర్వాతే వాహనాలు నడపడం మంచిదని కేవీబీపురం తాసిల్దార్ శ్రీదేవి ఓ ప్రకటనలో బుధవారం సాయంత్రం హెచ్చరించారు.

# వసంత మండపంలో శాస్త్రోక్తంగా గోపూజ



**తిరుమల** కార్తీక మాసంలో టీటీడీ తలపెట్టిన విష్ణుపూజల్లో భాగంగా బుధవారం తిరుమల వసంత మండపంలో గోపూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ముందుగా రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారిని వసంత మండపంలో కొలువుతీర్చారు. ఈ సందర్భంగా వైఖానస ఆగమ సలహాదారులు శ్రీ మోహన రంగాచార్యులు మాట్లాడుతూ సనాతన ధర్మంలో గోవుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, గోపూజ ముక్కోటి దేవతల పూజాఫలంతో సమానమని అన్నారు. ముందుగా కార్తీక విష్ణుపూజా సంకల్పం చేసి ప్రార్థనా సూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లకు తిరువారాధన చేశారు. అనంతరం ఆవు, దూడకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం, హారతి సమర్పించారు. గోప్రదక్షిణ చేశారు. అనంతరం క్షమా ప్రార్థన, మంగళంతో ఈ పూజ ముగిసింది. ఈ కార్యక్రమంలో ధర్మగిరి వేద పాఠశాల వేదపండితులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 నుంచి 'ఆడుదాం..ఆంధ్ర' క్రీడోత్సవాలు..

**నందికొట్కూర్** గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ కమిషనర్ కిషోర్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.15 సంవత్సరాలపై బడి ఆసక్తి ఉన్న యువతి, యువకులు గ్రామ వార్డు సచివాలయం, గ్రామ వాలంట్రీల, 1902 ద్వారా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడలు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 15 నుండి ఫిబ్రవరి 3 వరకు కొనసాగుతుందన్నారు.క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి కలవారు పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 3లక్షల పోటీలు జరగనున్నాయని, ఇందులో జిల్లాలో దాదాపు 10వేల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# సిఎం పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం

**అవుకు/నంద్యాల :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 30 వ తేదీ అవుకు టన్నెల్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి ఎఎస్ఎల్ సర్వే నిర్వహించారు. తొలుత హెలిప్యాడ్, సేఫ్ రూమ్, ఎల్ 1, ఎల్ 2, పైలాన్ ఆవిష్కరణ తదితర ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు.అనంతరం సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని అప్పగించి పెండింగులో వున్న పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సేఫ్ రూమ్ లో నిపుణులైన వైద్యులతో పాటు అవసరమైన మెడిసిన్స్ తో పాటు అంబులెన్సును కూడా సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ కలెక్టర్ ను ఆదేశించారు.ఎల్ 1, ఎల్ 2 లలో ఉన్న ప్రజా ప్రతినిధులను ముందుగానే జాబితా తయారు చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కా ప్రణాళికతో విధులు నిర్వహించుకోవాలని ఆర్డీవో లను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి పైలాన్ వరకు ముమ్మర పారిశుద్ధ చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు 600 మీటర్ల దూరం వున్న రహదారి వెంట ఆకర్షణీయ రీతిలో అందంగా పూలతో అలంకరించాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్, పైలాన్ ప్రాంతాల్లో దుమ్ము లేకుండా వాటరింగ్ చేయించాలని అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ ప్రయాణించే రహదారి గుంతలు లేకుండా చదును చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అధికారులకు కేటాయించిన విధులు పక్కా ప్రణాళికతో త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. సున్నితమైన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. సీఎం చేరుకునే మూడు గంటల ముందుగానే కేటాయించిన అధికారులు తమ తమ ప్రదేశాల్లో ఉండి విధులు నిర్వహించాలన్నారు ఆలస్యం అయ్యే కొద్ది సెక్యూరిటీ టైట్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిఆర్ఓ పుల్లయ్య, పోలీసు, రెవెన్యూ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు

చేరుకోనున్నారు. ఎన్నికల సామగ్రి, సిబ్బందిని చేరవేసేందుకు ఉంచిన వాహనాలకు ముందే రూట్ మ్యాప్ ఇచ్చారు. ఆ ప్రకారమే వెహికల్స్ మూమెంట్ ఉంటుంది. వేరే దారిలో వెళ్లే పరిస్థితి ఉండకూదు. మార్గ మధ్యలో ఆప కూడదని కూడా ఆదేశాలు ఉన్నాయి. వాటికి జీపీఎస్ ట్రాకింగ్ ఉంటుందని ఏ జరుగుతుందో స్పష్టంగా తెలిసిపోతుందని ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులు అక్కడకు చేరుకుంటారని పేర్కొన్నారు. గురువారం ఉదయం ఐదున్నరకే మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఆటైంకు అభ్యర్థుల ఏజెంట్లు పోలింగ్ కేంద్రంలో ఉండాలని అధికారులు ఆదేశించారు. పోలింగ్ ఏజెంట్లు ఈవీఎంలను టచ్ చేయడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అందరి సమక్షంలో మాక్ పోలింగ్ జరిగిన తర్వాత ఉదయం ఏడు గంటలకు సాధారణ పోలింగ్ ప్రక్రియ మొదలు కానుంది. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదు వరకు పోలింగ్ జరగనుంది. నక్సల్స్ ప్రభావిత 13 నియోజకవర్గాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిస్తారు మిగతా ప్రాంతాల్లో ఐదు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఐదు గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు వేసుకునే హక్కు ఉంటుంది. పోలింగ్ కోసం ఎన్నికల సంఘం ఈసారి విస్తృత ఏర్పాట్లు చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అక్కడ దివ్యాంగుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంది. వారు ఓటు వేసి వెళ్లేందుకు వీలుగా 21 ,686 వీల్‌ఛైర్లు ఏర్పాటు చేసింది. 80 ఏళ్లుపైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కూడా కల్పిస్తోంది. ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు పంపిణీ చేసింది. దివ్యాంగుల కోసం బ్రెయిలీ లిపి ఉన్న ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 644 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో 120పైగా కేంద్రాలను దివ్యాంగులే నిర్వహించనున్నారు. మరో ఆరువందల కేంద్రాలను మహిళలు నిర్వహించనున్నారు. ఎన్నికల కోసం 375 కంపెనీల సాయుధ బలగాలు, 50వేల మంది స్థానిక పోలీసులను ఎన్నికల సంఘ వినియోగిస్తోంది. ఓటరు స్లిప్‌లను మాత్రం గుర్తింపు కార్డుగా పరిగణలోకి తీసుకోమని... ఓటరు ఐడీ కానీ వేరే ఇతర 12 రకాల ఐడీలు కానీ ఉండాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటరు స్లిప్పులపై ఎలాంటి గుర్తులు ఉండటానికి వీల్లేదని చెప్పింది. అలాంటి వాటిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతి ఇస్తామని లేకుంటే తిరస్కరిస్తామని పేర్కొంది. ఓటు వేసేందుకు వచ్చిన వాళ్లు ఎవరూ ఫోన్లు తీసుకురావద్దని అధికారులు సూచిస్తున్నారు. ఓట్లు వేసినప్పుడు సెల్ఫీలు, ఇతర ఫొటోలు తీయడానికి కూడా వీల్లేదని చెబుతున్నారు. అలాంటి ప్రయత్నాలు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్షార్హులు అవుతారని హెచ్చరిస్తున్నారు.

## పౌరసత్వ సవరణ చట్టం
# అమలును ఎవరూ అడ్డుకోలేరు

జాబితాలో ముస్లింలను చేర్చకపోవడం దేశంలో తీవ్ర నిరసనలకు దారితీసింది. దాంతో సీఏఏ అమలు అప్పట్లో నిలిచిపోయింది. తాజాగా, సీఏఏ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏ భారత దేశానికి చెందిన చట్టం అని, దీని అమలును ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగానే సీఏఏను వ్యతిరేకిస్తున్నారని అమిత్ షా విమర్శించారు."బెంగాల్ లోకి చొరబాటుదారుల ప్రవేశాన్ని మమతా బెనర్జీ అడ్డుకోలేకపోతున్నారు. బెంగాల్ లో చొరబాటుదారులకు యథేచ్ఛగా ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు మంజూరు అవుతున్నాయి. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ మమతా బెనర్జీ మాత్రం మౌనంగా చూస్తున్నారు. దేశంలోకి చొరబాటుదారుల ప్రవేశానికి ఆమె మద్దతు పలుకుతున్నారు కాబట్టే సీఏఏను వ్యతిరేకిస్తున్నారు. అసోంలో చొరబాట్లను అడ్డుకోవడంలో అక్కడి ప్రభుత్వం విజయవంతమైంది. కానీ బెంగాల్ లో చొరబాటుదారులకు ఎలాంటి ఆటంకాలు లేవు. అందుకు కారణం టీఎంసీ ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలే" అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

# ఎలక్షన్ ఎఫెక్ట్

ఆరోపణలతో డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ యాదగిరి, సీఐ జహంగీర్‌లను విధుల నుంచి ఈసీ తప్పించింది. ఈ ముగ్గురు పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారికి ఈసీ లేఖ రాసింది. ఎన్నికల తనిఖీల్లో భాగంగా ముషీరాబాద్‌లోని సంతోష్ ఎలైట్ అపార్ట్‌మెంట్‌లో సుమారు రూ.18 లక్షల నగదు, చెక్‌బుక్, 2 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదు ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ కుమారుడు ముఠా జై సింహకు చెందినదిగా పోలీసులు గుర్తించగా ఎఫ్ఐఆర్‌లో మాత్రం నిందితుల వివరాలు గుర్తుతెలియనివారిగా పేర్కొనటం గమనార్హం. ఈ కేసులో ముఠా జై సింహను కాకుండా ముఠా గోపాల్ స్నేహితులు సంతోష్, సుధాకర్‌ను అరెస్టు చేశారు. అయితే అసలైన నిందితులను అరెస్టు చేయకుండా సరైన సెక్షన్ల కింద కేసు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఈసీ గుర్తించింది. దీంతో ముషీరాబాద్ సీఐ జహంగీర్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లను సస్పెండ్ చేస్తూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. సీఐ జహంగీర్ స్థానంలో ముషీరాబాద్ స్టేషన్‌లో పనిచేస్తున్న డీఐ వెంకట్ రెడ్డిని నియమించినట్లు హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్య ప్రకటించారు.

## 13 లక్షల కోట్ల పెట్టుబడులు 6 లక్షల ఉద్యోగాలు

కలెక్టర్లు చేయి పట్టి నడిపించాలని సూచించారు సీఎం జగన్.. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో 130 భారీ, అతిభారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయగలిగాం. 69 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 86 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వగలిగామన్నారు.

### కలెక్టర్లు చేయి పట్టి నడిపించాలి

ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో ఎప్పుడూ చూడని అడుగులు వేశాం. కోవిడ్ సమయంలోకూడా కుప్పకూలిపోకుండా చేయూత నిచ్చాం అని తెలిపారు. 1.88 లక్షల ఎంఎస్ఎంఈలు కొత్తగా వచ్చాయి. 12.62 లక్షల ఉద్యోగాలు వీటిద్వారా వచ్చాయి. పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి ఫోన్‌కాల్ దూరంలో ఉన్నాం అని స్పష్టం చేశారు. 9 ప్రాజెక్టుల్లో 3 ప్రారంభిస్తున్నాం, మిగతా ఆరు పనులు ప్రారంభిస్తున్నాం.. దాదాపు 1100 కోట్ల పెట్టుబడి, 21 వేలమందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉందన్నారు. పత్తికొండకు నేను వెళ్లినప్పుడు అక్కడ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పాం.. ఈ మేరకు ఇవాళ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్నాం అని ఈ సందర్భంగా వెల్లడించారు సీఎం జగన్.

### అధికారుల కృషితో వేగంగా పరిశ్రమలు

అధికారులు మంచి కృషి చేశారు అంతే వేగంగా అడుగులు ముందుకేయాలన్న ఆయన పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నవారందరికీ కూడా ఆల్ ది బెస్ట్ చెప్పారు ఎంఎస్ఎంఈలకు ఫిబ్రవరిలో ప్రభుత్వం తరఫున ఇన్సెంటివ్‌లు అందించనున్నాం అని పేర్కొన్నారు. ఏపీలో పారిశ్రామిక అభివృద్ధి లేదని పరిశ్రమలన్నీ వెనక్కి వెళ్లిపోతున్నాయని పెట్టుబడులు రావడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న సమయంలో వరుసగా పరిశ్రమల్ని ప్రారంభిస్తున్నారు సీఎం జగన్.

# కేటీఆర్‌పై చర్యలు తీసుకోండి

పార్టీ ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్ నేత టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ ఈ మేరకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నేత నిరంజన్ తన ఫిర్యాదులో ఓటర్లను ప్రభావితం చేసేలా బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రవర్తించారని, కచ్చితంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసి, సైలెంట్ పీరియడ్ కొనసాగుతున్న తరుణంలో ఎటువంటి పార్టీ కార్యకలాపాలు నిర్వహించకూడదని ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉన్నప్పటికీ, కేటీఆర్ ఆ నిబంధనలను తుంగలో తొక్కి తెలంగాణ భవన్లో దీక్ష దివస్ ను నిర్వహించారన్నారు.కేటీఆర్ రక్తదానం కార్యక్రమాన్ని చేశారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎంతో చేశారని, ఆ రోజులను మళ్లీ గుర్తు చేసుకోవాలని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఓటర్లను ప్రభావితం చేసేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష చేసిన రోజున దీక్ష దివస్ గా బిఆర్ ఎస్ పార్టీ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలు అవుతున్న తరుణంలో ఓటర్లను ప్రభావితం చేసేలాగా కార్యకలాపాలు నిర్వహించారని, బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో కార్యక్రమాన్ని నిర్వహించి, రక్తదానం చేసి, కేటీఆర్ మాట్లాడారని కాంగ్రెస్ పార్టీ నేత నిరంజన్ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల అధికారికి ఫ్యాక్స్ ద్వారా లేఖ పంపిన ఆయన వెంటనే కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లవారితే ఎన్నికలు జరుగుతాయి అనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ ఫిర్యాదు చేయడం హాట్ టాపిక్ గా మారింది.

# కాయ్ రాజా కాయ్

ఎవరికి ఎంత మెజార్టీ వస్తుందన్న పందేలు కూడా కాస్తున్నారు. లక్షలు కాదు కోట్లలో బెట్టింగ్స్ జరుగుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో ఏ పార్టీ గెలుస్తుంది. ఎవరు అధికారంలోకి రాబోతున్నారు. రాష్ట్రంలో ఎవరిని చూసినా ఇదే చర్చ. ఊరు వాడా, పల్లె పట్నం అని తేడా లేకుండా ప్రతి గల్లిలోనూ ఏ నలుగురు గుమిగూడినా ఇదే చర్చ. తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాల్లో ఏ పార్టీ, ఎన్ని సీట్లు సాధిస్తుందనే అంచనాలపై వేర్వేరు బెట్టింగ్ సంస్థలు పందేలు నిర్వహిస్తున్నాయి. ప్రముఖులు ప్రచారకర్తలుగా ఆయా సంస్థల వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లకు విస్తృత ప్రచారం కల్పిస్తుండటం, వెబ్‌సైట్లు, బస్టాపులు, ఆటోలపై వారి ప్రకటనలు ప్రదర్శిస్తున్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీలు ఎన్ని స్థానాల్లో గెలుస్తాయి ఎన్ని సీట్లతో సరిపెట్టుకుంటాయి. అంటూ ఆన్‌లైన్ బెట్టింగ్ సంస్థలు ప్రకటనలు ప్రదర్శిస్తున్నాయి. డిసెంబరు 3వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయని పందెంలో గెలిచిన వారు అంతకంత డబ్బు సంపాదించుకోవచ్చని ఊరిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిత్యం రకరకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే బెట్టింగ్ సంస్థలు అంతకు మించి హడావుడి పెంచాయి. తెలంగాణలోనే కాదు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో సర్వేలు చేయించి మరీ పందాలు కాస్తున్నారు బుకీలు. కేసీఆరే సీఎం అవుతారని, హంగ్ వస్తుందని, కాంగ్రెస్ గెలుస్తుందంటూ కోట్లాది రూపాయల్లో బెట్టింగులు కాస్తున్నారు. బీఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయనే దాని పైన కూడా పందాలు జరుగుతున్నాయి. రేవంత్ రెడ్డి రెండు చోట్ల గెలుస్తాడా, కేసీఆర్ కు ఎంత మెజార్టీ వస్తుంది. కోమటిరెడ్డి బ్రదర్స్, మైనంపల్లి గెలుస్తారా లేదా అన్న అంశాలపైనా బెట్టింగ్ జరుగుతోంది. మూడో తేదీ లోపు వేల కోట్ల బెట్టింగ్ జరిగే అవకాశం ఉందని అంచనా.

# టీడీపీ-జనసేన పొత్తుకు జగనే కారణం

వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నించారని, కాని పిల్ల సైకోలు తనను ఏమీ చేయలేరని నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. గతంలో సీఎం జగన్ మాటలు విన్న అధికారులంతా ఇప్పుడు ఢిల్లీకి క్యూ కడుతున్నారని లోకేష్ గుర్తుచేశారు. అలాగే రాష్ట్రంలో ఉపాధ్యాయులను ప్రభుత్వం ఇబ్బందులు పెడుతూ మెమోలు ఇస్తోందని ఆరోపించారు. మూడు నెలలు ఓపిక పట్టాలని వారిని లోకేష్ కోరారు. గతంలో జగన్.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలవకుండా విశ్వప్రయత్నాలు చేసారని, కానీ అది జరగలేదన్నారు. జైల్లో ఉన్న తన తండ్రి చంద్రబాబును కలిసి పవన్ చాలా బాధపడ్డారని లోకేష్ తెలిపారు. అప్పుడే టీడీపీ-జనసేన పొత్తుపై ప్రకటన చేసారని లోకేష్ తెలిపారు.

# రాబోవు ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలి

**- నెలవారి సమీక్షలో జిల్లా ఎస్పీ**





**తిరుపతి** జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఈ రోజు ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సావేరి కాన్ఫరెన్స్ హాల్ లో నెలవారీ నేర సమీక్షా సమావేశమాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల దృష్ట్యా ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాలికలను సిద్ధం చేసుకోవాలని, అందరం ఇప్పటి నుండే సిద్ధంగా ఉండాలని ఎన్నికలు సజావుగా సాగేందుకు ముందుగానే సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆ ప్రాంతాలను సెక్టార్ ల ప్రకారం విభజించి ప్రత్యేక అధికారులను నియమించి, అక్కడ అనుసరించవలసిన కార్యాచరణ గురించి అధికారులకు దిశానిర్దేశం చేసారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 అతీజాఞ కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు మరియు ఇతర కేసులను సమీక్షించారు.. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్థుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు.

# బండి సంజయ్ అకృత్యాలతో ప్రజలు విసిగి వేసారి పోయారు: మంత్రి గంగుల



**కరీంనగర్ :** కరీంనగర్‌లో బండి సంజయ్ అకృత్యాలతో ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అని బండి సంజయ్‌ని ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌కి నిరాశే మిగిలింది.ధర్మం కోసం అని దేవుడి పేరు చెప్పే బండి సంజయ్ ఒక్క గుడికి పైసా ఇవ్వలేదని విమర్శించారు. మేము వెంకటేశ్వర స్వామి గుడి, ఇస్కాన్ కడుతుంటే బండి సాయం ఏది?ఎంపీగా బండి సంజయ్ ఘోరంగా విఫలం అయ్యారని మండిపడ్డారు.బీఆర్ఎస్ మంచి మెజార్టీతో నాలుగోసారి విజయం సాధించబోతున్నదని, దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా మేము మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బుల పంపిణీకి వెళ్లిన బండి సంజయ్సీసీ ఫుటేజ్‌ను బయటపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిన్న ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘించి బీజేపీ వాళ్లు డబ్బులు, మద్యం పంపిణీ చేశారు. బండి సంజయ్ కొత్తపల్లిలో చాలా దారుణంగా వ్యవహరించాడు. పార్లమెంటు సభ్యుడి స్థాయిలో హుందాగా ఉండాల్సిన వారు అలా చేయడం ఏంటి ?సంజయ్ డబ్బులు, మద్యం పంపిణీ చేయలేదని భాగ్యలక్ష్మి టెంపుల్‌లో ప్రమాణం చేస్తారా..? అని సవాల్ విసిరారు.నిన్న కొత్తపల్లిలో డబ్బులు పంపిణీ చేస్తుంటే మా వాళ్లు పట్టుకున్నారు. డబ్బులు పంచుతూ బండి సంజయ్ అడ్డంగా దొరికిపోయి, రివర్స్‌లో అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు డబ్బులు పంచుతున్నారని గొడవ చేశారు. బండి సంజయ్ డబ్బులు పంచారని సీసీ ఫుటేజీలో చాలా క్లియర్ గా కనిపించిందన్నారు. ఇంట్లో ఉన్న మా కార్యకర్తపై స్వయంగా దాడులు చేసాడు. మేము డబ్బులు పంచుతున్నారని ఆరోపిస్తున్న సంజయ్ మొదట పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని సూటిగా ప్రశ్నించారు.

ఒక ఎంపీవి అయి ఉండి గుండాలను తీసుకుపోయి దాడులు చేస్తావా..ఇంట్లో ఉన్న కార్యకర్తను కొట్టి బూతులు తిడతావా? ఇదేనా దేశం, కోసం ధర్మం కోసం పని చేయడమని ఫైర్ అయ్యారు. బండి సంజయ్ చూపెట్టిన ఓటర్ లిస్ట్ వారి కారులోనే దొరికింది. మా మీద బురద చల్లుతున్నాడు. లక్ష సెల్ ఫోన్లు అని ప్రచారం చేసిన సంజయ్ అవి ఎక్కడ ఉన్నాయి. నిజంగా మేము పంచినట్లయితే ఒక్కటైనా చుపించాలిగా ? సీఎంఓ నుంచి అధికారులు వచ్చి డబ్బులు ఎందుకు పంచుతారన్నారు. మళ్లీ నీ బూటకపు మాటలు నమ్మే స్థితిలో కరీంనగర్ ప్రజలు లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో బండి సంజయ్ ఓడిపోవడం ఖాయమన్నారు.

## మహేశ్వరంలో ఎన్నికల సిబ్బంది అందోళన

**రంగారెడ్డి** మహేశ్వరం ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లు సరిగ్గలేవనిఉద్యోగులు ఆందోళనకు దిగారు. రంగారెడ్డి జిల్లా మంగల్ పల్లి లోని సీవీఆర్ ఇంజినీరింగ్ కలశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో భోజన ఏర్పాట్లు సరిగ్గా లేకపోవడంతో ఉద్యోగుల ఆందోళన, 5000 మందికి రెండుకౌంటర్లు పెట్టడం తో తీవ్రంగా ఇబ్బంది లుపడుతున్నామనిఅన్నారు.ఏర్పాట్లు సరిగ్గాచేయకుంటేవిధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు.

# పల్లె బాట పట్టిన ఓటర్లు

**హైదరాబాద్** ఎన్నికల సందర్భంగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవడం కోసం, మరియు మంచి రోజు కావడంతో పెళ్ళిళ్ళు, శుభకార్యాలు కూడా బాగానే ఉండడంతో తమ సొంతూర్లకు వెళ్ళడానికి నగర ప్రజలు సిద్ధమయ్యారు. అందులో భాగంగా తమ కుటుంబ సభ్యులతో కలసి పల్లె బాట పట్టడంతో ప్రయాణికుల రద్దీతో సికింద్రాబాద్ లోని జూబ్లీ బస్ స్టాండ్ కిటకిట లాడుతుంది. కాగా పోయే వాళ్లంతా ఓటు హక్కును వి?యోగించుకునేందుకు వెళితే మంచిదే. కానీ ఇక్కడ ఓటు హక్కును కలిగి ఉండి రెండు రోజులు సెలవు వచ్చిందని ఓటు హక్కును వినియోంచు కోకుండ విహార యాత్రలకు వెళితే మాత్రం ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఇంకా తెలియక పోవడం శోచనీయం.

## అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం లెక్కింపునకు సంబంధించి ఇప్పటి నుంచే సర్వం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 49 లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసింది. ఇప్పటికే పనులు స్టార్ట్ చేసింది ఈసీ. హైదరాబాద్ మహానగరంలో అత్యధికంగా 14 లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ఎన్నికల సంఘం అధికారులు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మిగిలిన జిల్లాల్లో ఒక్కొటి చొప్పున ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు

## రంగారెడ్డి జిల్లాలో ఎన్నికలకు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- అత్యధికంగా పోస్టల్ బ్యాలెట్ లు వినియోగించుకున్నారు**

**- రంగారెడ్డి ఎన్నికల అధికారి , కలెక్టర్ భారతీ హిలికెరీ**

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లాలో ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని రంగారెడ్డి ఎన్నికల అధికారి , కలెక్టర్ భారతీ హిలికెరీ తెలిపారు. రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగల్ పల్లి లోని సీవీఆర్ కళాశాల లొ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని రంగారెడ్డి ఎన్నికల అధికారి , కలెక్టర్ భారతీ హిలికెరీ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3453 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 15,212 మందిని పోలింగ్ విధుల కోసం నియమించడం జరిగిందన్నారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. పోలింగ్ కోసం తగు భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ను జిల్లాలో అత్యధికంగా వినియోగించుకున్నారని తెలిపారు.

## పెద్దపల్లి నియోజకవర్గ
## అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎన్నికల రంగం సిద్ధం చేశారు ఎన్నికల అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 26కౌంటర్లు ఏర్పాటు చేయగా పీఓ లు ఏపిఓలు మధ్యాహ్నం వరకు వారి ఎన్నికల కేంద్రాలకు చేరుకొంటారని రాత్రి అక్కడే బసచేసి గురువారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ అనంతరం ఎన్నికల మెటీరియల్ తో తిరిగి జూనియర్ కళాశాల కు చేరుకుంటారని ఎన్నికలు సజావుగా సాగేందుకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల అధికారుల కు అన్ని సౌర్యాలు ఏర్పాటు చేసినట్లుగా ఎన్నికల అధికారి మదు మోహన్ తెలిపారు ఎన్నికల కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు గా పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ తెలిపారు.

## శ్రీ మఠంలో ధాత్రి హోమం
# నిర్వహించిన పీఠాధిపతి

**మంత్రాలయం** కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్రం ధార్వాడ అఖిల భారత విజయ దసరా క్షేత్ర ఆరాధన సమితి అధ్వర్యంలో ధాత్రి హోమం నిర్వహించారు మఠం పీఠాధిపతి స్వామిజీ, ఆధ్వర్యంలో, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనానికి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి మూల బృందావనానికి ప్రత్యేక కోటి పుష్పార్చనతో అలంకరించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూలరామ దేవతలకు విశేష అభిషేకాలు సమర్పించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు

# తెలంగాణలో ఓటేసిన వారు ఎపిలో వేయరాదు

**- ఒకరికి ఒకేచోట ఓటుండేలా చూడాలి**

**- 16 లక్షల మంది వరకు రెండుచోట్లా ఓట్లు**

**- ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన మంత్రులు**

అమరావతి,నవంబర్29(ఆర్ఎన్ఎ): ఒక వ్యక్తికి ఒకేచోట ఓటు ఉండాలనేది వైసీపీ సిద్ధాంతమని, లక్షల మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని, ఇలాంటి వాటిని సరిచేయాలని ఎన్నికల కమిషన్‌ను కలిసామని మంత్రి జోగి రమేష్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనాను వైసీపీ నేతలు కలిసారు. అనంతరం మంత్రి జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఓటు వేసిన వారు ఏపీ లోనూ ఓటు వేసే అవకాశం ఉందని, అక్కడ ఓటు వేసిన తర్వాత రద్దు చేసుకుని ఏపీలో ఓటు వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎలాగూ ఓడిపోతారనే ఉద్దేశంతో ఎన్నికలకు ముందే టీడీపీ తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని, ఆ పార్టీ చేవలేని పార్టీలా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లో నారా లోకేష్ ను ఉరికిస్తామని, 50 రోజులు ఢిల్లీ పారిపోయిన ఆయన సీఎంను భయపెడతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల్లో ఓట్లు ఉన్నవారు 16 లక్షల వరకు ఉన్నారని.. అలాంటి వారిని ఒకే చోటకు పరిమితం చేయాలన్నారు. తెలంగాణలో ఓటు వేసిన వారు ఏపీలో వేయకుండా చూడాలని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈసీకి ఫిర్యాదు చేసామని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు.

ఈసీని కలిసినవారిలో మంత్రులు జోగి రమేష్, మేరుగా నాగార్జున, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు ఉన్నారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు, నకిలీ ఓట్ల అంశం, రెండు రాష్ట్రాల్లో ఓటు ఉండటంపై ఫిర్యాదు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓట్లు ఉన్నవారు 16 లక్షల వరకూ ఉన్నారని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. రెండుచోట్ల ఓటు ఉన్న వారిని ఒకే చోటకు పరిమితం చేయాలన్నారు. తెలంగాణలో ఓటు వేసిన వారు ఏపీలో వేయకుండా చూడాలన్నారు. అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈసీకి ఫిర్యాదు చేశామని మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఒక వ్యక్తికి ఒకేచోట ఓటు ఉండాలనేది వైసీపీ సిద్ధాంతమని మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. లక్షల మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వాటిని సరిచేయాలని ఎన్నికల కమిషన్‌ను కలిశామన్నారు. తెలంగాణలో ఓటు వేసిన వారికి ఏపీలోనూ ఓటు వేసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ఓటు వేసిన తర్వాత అక్కడ రద్దు చేసుకుని ఇక్కడ ఓటు వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎలాగూ ఓడిపోతారనే ఉద్దేశంతో ఎన్నికలకు ముందే మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.


# సిబిఐకి స్కిల్ కేసు విచారణ

**- ఉండవల్లి కేసుపై హైకోర్టులో విచారణ వాయిదా**

అమరావతి, స్కిల్ డెవలప్‌మెంట్ కేసును సీబీఐకి ఇవ్వాలని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈకేసుపై బుధవారం హైకోర్టులో విచారణకు రాగా.. కొంత మందికి మాత్రమే నోటీసులు అందాయని మరి కొంతమందికి నోటీసులు అందలేదని పిటిషనర్ తరపున న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 39 మంది ప్రతివాదులకు నోటీసులు ఇచ్చామని మిగతా వారి అడ్రస్‌లు తప్పుగా ఉండటంతో అవి చేరలేదని కోర్టుకు రిజిస్ట్రార్ తెలిపారు. వీరికి పర్సనల్ నోటీసులు ఇవ్వటానికి పిటిషనర్ అనుమతి కోరారు. దీంతో కొత్త అడ్రసులతో మళ్లీ ఫ్రెష్ నోటీసులు ఇవ్వడానికి కోర్టు అనుమతి ఇస్తూ.. తదుపరి విచారణను డిసెంబర్ 30కు వాయిదా వేసింది.

# సలార్ విడుదలకు సన్నాహాలు

## ఆకట్టుకుంటున్న ప్రచార చిత్రాలు




గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న సలార్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా? డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. సలార్‌లో పృథ్విరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తుండగా.. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది.కాగా పార్టు 1లో పృథ్విరాజ్ సుకుమారన్, ప్రభాస్ స్నేహితులుగా, శత్రువులుగా కనిపిస్తారని చెప్పాడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. అంతేకాదు సలార్‌కు కేజీఎఫ్‌తో ఎలాంటి కనెక్షన్ ఉండదని కూడా చెప్పాడు. సలార్ పార్టు 2 ఎప్పుడు మొదలవుతుందని ప్రశాంత్ నీల్‌ను అడుగగా.. అది లాజిక్‌తో కూడిన విషయమని.. సలార్ 2 ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందో చెప్పలేనన్నాడు. ఇదిలా ఉంటే ప్రశాంత్ నీల్ సలార్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ 31ను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. మార్చి 2024లో ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు సమాచారం. సలార్‌ను కేరళలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్విరాజ్ సుకుమారన్ హోం బ్యానర్ పృథ్విరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేస్తుంది. ఇక నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుండగా.. అనిల్ తడని నార్తిండియాలో విడుదల చేస్తోంది. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తోంది.సలార్ ట్రైలర్ డిసెంబర్ 1న రాత్రి 7:19 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సలార్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టీజర్‌లో గూస్‌బంప్స్ తెప్పించే విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కిస్తున్న సలార్ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.



# నితిన్‌కు అరుదైన బహుమతి

## - సంతకం చేసిన టీ షర్ట్ పంపిన క్రికెటర్ ధోనీ

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ . యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. క్యూటీ గాళ్ శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన డేంజర్ పిల్లా, బ్రష్ వేసుకో పాటలు మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. డిసెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ నేపథ్యంలో నితిన్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. కాగా టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ తన సైన్ చేసి ఉన్న టీ షర్ట్‌ను నితిన్‌కు బహుమతిగా అందించాడు. అంతేకాదు ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమా విజయం సాధించాలని శుభాకాంక్షలు కూడా తెలియజేశాడు. సర్‌ప్రైజ్ గిఫ్ట్‌పై నితిన్ స్పందిస్తూ.. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ నుంచి ఎక్స్‌ట్రా ఆర్డినరీ బహుమతి. ఈ కానుక అందించినందుకు ధన్యవాదాలు ధోనీ. లవ్ యూ.. అంటూ ట్వీట్ చేశాడు. టీషర్ట్ పట్టుకొని దిగిన స్టిల్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ధోనీని నితిన్ ఎప్పుడు.. ఎలా కలిశాడంటూ తెలుసుకునే ప్రయత్నంలో బిజీ అయిపోయారు నెటిజన్లు. కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు.

ఈ మూవీలో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం. నితిన్ మరోవైపు వెంకీ కుడుముల డైరెక్షన్‌లో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యేర్నేని, వై రవి శంకర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.


# వార్ ప్రాజెక్టులో జూనియర్ ఎన్టీఆర్

## - యాక్షన్ సీక్వెల్ స్టిల్స్ విడుదల




బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్న చిత్రం వార్ 2. హృతిక్ రోషన్ , టైగర్ ష్రాఫ్ కాంబోలో వచ్చిన వార్‌కు కొనసాగింపుగా వస్తున్న ఈ ప్రాజెక్టులో జూనియర్ ఎన్టీఆర్ జాయిన్ కావడంతో అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇటీవలే వార్ 2 షూటింగ్ స్పెయిన్‌లో నిర్వహించినట్టు అప్‌డేట్ వచ్చింది. ఈ షెడ్యూల్‌లో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్‌కు సంబంధించిన స్టిల్స్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే దానిపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు కావడం విశేషం. ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నింటి బాక్సాఫీస్ వద్ద మోత మోగించాయి. టైగర్ 3 ఎండింగ్‌లో వార్ 2 గ్లింప్స్ కూడా ప్లే చేయగా.. ప్రేక్షకులు థ్రిల్‌కు గురవుతున్నారు.అయాన్ ముఖర్జీ మరోవైపు బ్రహ్మాస్త్ర ఫ్రాంఛైజీ పనులపై కూడా ఫోకస్ పెట్టాడని తెలిసిందే. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర చిత్రంలో నటిస్తున్నాడని తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. దేవరతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రంలో పాపులర్ మలయాళ యాక్టర్ ÷న్ టామ్ చాకో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తున్న దేవర 2024 ఏప్రిల్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ సంయుక్తంగా తెరకెక్కి స్తున్నారు.

# డబుల్ ఇస్మార్ట్ లుక్స్ అదుర్స్




టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం ఇస్మార్ట్ శంకర్. ఈ చిత్రానికి సీక్వెల్‌గా హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న చిత్రం డబుల్ ఇస్మార్ట్ . ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్ నిర్మిస్తోంది. థియేటర్లలో ఉస్తాద్ రామ్, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ డబుల్ మాస్ మ్యాడ్‌నెస్‌ను ఎక్స్‌పీరియన్స్ చేసేందుకు కౌంట్‌డౌన్ షురూ అయింది. మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ.. కొత్త పోస్టర్ విడుదల చేశారు. రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని గన్స్ మధ్య స్టైలిష్‌గా డబుల్ ఇస్మార్ట్ లుక్‌ను విడుదల చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. వంద రోజుల్లో థియేటర్లలో సందడి అంటూ లాంఛ్ చేసిన లుక్ వైరల్ అవుతోంది. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ సీక్వెల్‌కు కూడా పనిచేస్తున్నట్టు .. పూరీ, మణిశర్మ, చార్మీతో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ ఈ విషయాన్ని తెలియజేశాడు రామ్. ఇసార్ట్ శంకర్‌ను మించిన ఆల్బమ్ రెడీ అవుతుందని ఈ స్టిల్‌తో క్లారిటీ ఇచ్చేశాడు.

ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ ఇప్పటికే శక్తిమంతమైన త్రిశూలం.. బ్యాక్ డ్రాప్‌లో మంటలు కనిపిస్తున్న లుక్‌ను విడుదల చేయగా.. ఈ సారి డబుల్ ఎంటర్‌టైన్ మెంట్ పక్కా అని చెప్పేస్తున్నాడు పూరీ జగన్నాథ్. రామ్ మరోవైపు పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో కూడా ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ఈ చిత్రాన్ని సప్త సాగరాలు ధాటి ఫేం రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా మెరువబోతుందని వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి మా ఊరి పొలిమేర-2




ఓటీటీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తున్న సినిమా మా ఊరి పొలిమేర 2 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతున్నది. నవంబర్ 3న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా నాలుగు వారాలైనప్పటికీ ఇంకా విజయవంతంగా నడుస్తూ దాదాపు రూ50 కోట్ల వరకు కలెక్షన్లు రాబట్టి సరికొత్త రికార్డులు తిరగరాసింది.మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో వచ్చిన ఈ పొలిమేర మొదటి భాగం ఓటీటీలో విడుదలవగా మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో రెండో భాగాన్ని థియేటర్లలో విడుదల చేయగా ఓటీటీని మించి ఆదరణను తెచ్చుకుంది. మౌత్‌టాక్ బాగా స్ప్రెడ్ అవడంతో పోటీ చిత్రాలను సైతం తట్టుకుని విజయదుందుబి మ్రోగించింది.అయితే ఇప్పుడు ఈ మా ఊరి పొలిమేర 2 ఉ సినిమా రిలీజై 4 వారాలు దాటి 30 రోజులు కావస్తుండడంతో సినిమాను ఓటీటీలోకి తేచ్చేందుకు డిస్నీ ఫ్లస్ హాట్‌స్టార్ ప్రయత్నాలు చేస్తున్నది. డిసెంబర్ 8న గానీ 15 నుంచి గానీ స్ట్రీమింగ్ చేయనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

# ఓటిటిలోకి వస్తున్న కీడాకోలా




ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు మరో కొత్త సినిమా సిద్ధమైంది. నవంబర్ 3న థియేటర్లలో విడుదలై మిక్స్‌ డ్ టాక్ తెచ్చుకున్న కీడా కోలా సినిమా ఓటీటీ విడుదలకు రెడీ అయింది. చైతన్య రావు, బ్రహ్మానందం, తరుణ్ బాస్కర్, ప్రధాన పాత్రల్లో నటించగా తరుణ్ భాస్కరే నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరించాడు. క్రైం, కామెడీ జోనర్లో వచ్చిన ఈ సినిమాలో కామెడీ టైమింగ్ బాగానే వర్కౌట్ అయినా ఎందుకనో 'ఈ నగరానికి ఏమైంది' సినిమా స్థాయిలో జనాలకు కనెక్ట్ కాలేకపోయింది. తక్కువ బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లకు వరకు కలెక్ట్ చేసి పర్వాలేదనిపించింది. అయితే సినిమా విడుదలై 4 వారాలు కావస్తుండడంతో చిత్రాన్ని డిసెంబర్ రెండో వారంలో ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు తీసుకు వస్తున్నట్లు సోషల్ మీడియాలో న్యూస్ బాగా వైరల్ అవుతున్నది. డబ్బు అవసరం చాలా ఉన్న తాతా మనువడు ఓ షాప్ లో కీడా కోలా అనే కూల్ డ్రింక్ కొనగా అందులో బొద్దింక వస్తుంది. దాన్ని క్యాష్ చేసుకోవాలనే క్రమంలో వారికి ఎదురైన అనుభవాలు, ఓ గ్యాంగ్ స్టర్ తరుణ్ భాస్కర్ (ఃఠజీసబీని ఃఠజీబిఞీఃస) ఎంట్రీతో వారి ప్లాన్ మారి కథ ఎలా మలుపులు తిరిగింది అనే తదితర సన్నివేశాలతో సినిమా రూపొందింది.

## కౌంటింగ్ వరకు స్ట్రాంగ్ రూమ్'పై

# నిఘా లేకుంటే కాంగ్రెస్ గల్లంతే

**- ఎంఆర్ శ్రీనివాస రావు**

- తెలంగాణ కాంగ్రెస్'కు 75-85 సీట్లు పక్కా
- బీఆర్ఎస్ జిమ్మిక్కుల్లో స్ట్రాంగ్ రూమ్'లోకి ఆగంతకులు.?
- కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా ఈవీఎంలను కనిపెట్టుకోవాల్సిందే
- ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆపే శక్తి ఏ పార్టీకి లేదు





**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రభుత్వం మారేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి కాంగ్రెస్ గాలి బలంగా వీస్తోందని, ఇది తుపానుగా మారనుందని టీపీసీసీ కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాస్ రావు అన్నారు.

### ఓటింగ్ తర్వాత ఫలితాలు తారుమారు..

తెలంగాణలో 85-95 స్థానాల్లో కాంగ్రెస్ జయభేరి మోగించనుందని ధీమా వ్యక్తం చేశారు. కానీ ఓటింగ్ తర్వాత ఫలితాలు తారుమారు అయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎల్లవేళలా బ్యాలెట్ బాక్స్ లను, స్ట్రాంగ్ రూములను కనిపెడుతూ ఉండాలని పిలుపునిచ్చారు.

### స్ట్రాంగ్ రూములపై కాంగ్రెస్ నజర్..

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రభంజనం సృష్టించనుందని, ఈ మేరకు సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు ఎం ఆర్ శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీకి ఇదే ఊపు ఉండేదని ఆయన గుర్తు చేశారు. కానీ అప్పటి అధికార పార్టీ టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉందని, ఈవీఎంలు ట్యాంపరింగ్ అయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయని, ఫలితంగా కాంగ్రెస్ ఓటమిపాలైందన్నారు. మరోవైపు పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నాక, అవి నేరుగా స్ట్రాంగ్ రూముల్లోకి చేరాలన్నారు. దీనిపై పోలీసుల పర్యవేక్షణ కఠినంగా ఉండాలన్నారు.

### సాఫ్ట్ వేర్'లో మార్పులు చేర్పులు వద్దు..

అలా కాకుండా మధ్యలో అనధికార వ్యక్తులు, ఐటీ నిపుణులు చేరి ఈవీఎం లలో సాఫ్ట్ వేర్'లో మార్పులు చేర్పులు చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. ఫలితంగా ఈవీఎంలు కౌంటింగ్ సమయానికి ఎవరికీ ఓట్లు వేసినా అది అధికార పార్టీ బీఆర్ఎస్'కే లాభం కలిగేలా చూపించే ముప్పు ఉందన్నారు. ఇలాంటి పద్ధతులతోనే తీవ్ర వ్యతిరేకతతో ఎన్నికల్లోకి వెళ్లిన అప్పటి టీఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమి పాలవుతుందని అనుకున్నామని, కానీ ఏకంగా 88 సీట్లు గెలవడం రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశాన్ని విస్మయపర్చిందన్నారు. కాబట్టి ఇప్పుడు కాంగ్రెస్ పెద్దలు జాగ్రత్త వహించాలన్నారు.

### గతంలో జరిగినట్లు జరగనివ్వకూడదు..

ఈసారి గతంలో జరిగినట్టు కాకుండా స్ట్రాంగ్ రూముల్లో కేంద్ర భద్రతా బలగాలు, పోలీసుల భద్రతతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, క్యాడర్, కార్యకర్తలు వాటిపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల్లో ట్యాంపరింగ్, ఈవీఎంలో అవకతవకలు, సాఫ్ట్ వేర్ మొరాయించడం, సాంకేతికత ఇబ్బందులు లేకుండా పోలింగ్ సజావుగా జరిపితే కాంగ్రెస్ పార్టీకి 100కుపైగా స్థానాలను కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## నగరవాసులను పొల్యూషన్‌తో

# ఉక్కిరిబిక్కిరి చేయకండి

- 28 వరకు సౌండ్ పొల్యూషన్, ట్రాఫిక్ జామ్ లతో హైదరాబాద్ వాసులకు నరకమే
- గెలిచిన పార్టీ శ్రేణులూ టపాసులు కాల్చొద్దు
- అభ్యర్థి గెలిస్తే మిఠాయిలు పంచుకోండి లేదా డాన్సులు చేసుకోండి
- టపాసులు కాల్చితే తీవ్ర వాయు, శబ్ధ కాలుష్యం
- ఇప్పటికే కలుషితమైన హైదరాబాద్ మహానగరం
- మరింత కాలుషితమయం చేయొద్దంటున్నాము



**(ఆర్ కె-ప్రశ్న న్యూస్ బ్యూరో)**



తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీల నాయకులు పాటలతో మైకులతో ప్రజల చెవులు పగలగొట్టారు. మరోపక్క ర్యాలీలతో బహిరంగ సభలు అంటూ నిత్యం ట్రాఫిక్ జాములు చేస్తూ వాహనాదారులకు, ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించారు. గంటలకు కొద్దిగా వాహనాలు రోడ్లపై ఉండడంతో వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ పోలింగ్ జరగనుంది. దీంతో ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అయితే పోలింగ్ పూర్తి అయ్యాక, మరోవైపు డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడయ్యాక ఆయా గెలిచిన అభ్యర్థుల తరఫున ఉన్న పార్టీ శ్రేణులు, నాయకులు, క్యాడర్ టాపాసులకు దూరంగా ఉండాలని నగర వాసులు కోరుతున్నారు. మీ గెలుపు అందరికీ సంతోషం కావాలి కానీ ప్రజలకు ఇబ్బందిగా మారొద్దని వాతావరణ కాలుష్యం చేయొద్దని కోరుతున్నాము.

### మిఠాయిలు పంచుకోండి..

ఒకవేళ ఆయా అభ్యర్థులు గెలిస్తే మిఠాయిలు పంచుకోవడం, ఆలింగనం చేసుకోవడం, ఇంకా కుదరకపోతే చిన్న సౌండ్ ఏర్పాటు చేసుకుని ఆనందంగా సంబురాలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
అంతేగానీ విపరీతమైన టపాసులు కాల్చి వాయు కాలుష్యం, బ్యాండ్లు పెట్టి శబ్ద కాలుష్యం, ర్యాలీలు చేసి ట్రాఫిక్ జాములు చేయకూడదని ప్రజలు సూచిస్తున్నారు. ఇదే జరిగితే మహానగరంలో ఇప్పటికే విపరీతంగా వాయు కాలుష్యం ఉందని, అసలే చలికాలంలో పొల్యూషన్ మరింత పెరిగితే అంతా రోగాల బారినవ పడతారని ఆందోళన వ్యక్తం చేశారు.

### టపాసులతో తీవ్ర కాలుష్యం..

ప్రస్తుత పరిస్థితుల్లో కాలుష్యం అదుపులో ఉండాలంటే, టపాసులు కాల్చడం వంటి వాటికి దూరంగా ఉండాలని స్పష్టం చేస్తున్నారు. లేనిపక్షంలో వాయు కాలుష్యంతో నగరం అల్లాడిపోతుందని, ఈ మేరకు నగర వాసులు అనారోగ్యం బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బాగు కోసం గెలిచిన అభ్యర్థులు టపాసులు కాల్చడం మాని ప్రజలకు మంచి చేయాలని కోరుతున్నారు.

### హైదరాబాద్ మరో దిల్లీ కానివ్వకండి..

హైదరాబాద్ మహానగరం మరో దిల్లీ కాకుండా పొల్యూషన్ అదుపులో ఉండాలంటే రాజకీయ పార్టీలు, అసెంబ్లీ అభ్యర్థులు, పోలీసులు, అధికారులు, నాయకులు, కార్య కర్తలు, ప్రజలు అందరూ విజ్ఞతతో ప్రవర్తించాలని కోరుతు న్నారు. ఇప్పటికే దిపావళీ, కార్తీక పౌర్ణమి సందర్భంగా కాల్చిన భారీ టపాసులతో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుందన్నారు. మరోవైపు వేలాది వాహనాలతో ట్రాఫిక్, వాహనంలో నుంచి వచ్చే కార్బన్ ఉద్గారాలు నగర వాసులను వెంటాడుతున్నాయన్నారు. ఈ సందర్భంలో హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య రహితంగా ఉంచితేనే అందరికీ ఆరోగ్యం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే రాజకీయ పార్టీలు టపాసులు లేకుండా స్వీట్స్ తో సంబురాలు జరుపుకునేలా క్యాడర్ ను సిద్ధం చేయాలని కోరుతున్నారు. మరో వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం ఈ మేరకు చర్యలు తీసుకుంటే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని నగరవాసులు కోరుతున్నారు.



## సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలారా లోకల్ అభ్యర్థిని గెలిపించుకోండి

- నేతికార్ ప్రవీణ్ లాల్
- స్థానికులను గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధి సులభం
- లోకల్ ముద్దు, నాన్ లోకల్ వద్దు ఇది స్థానికులు మర్చిపోవద్దు
- స్థానికులను గెలిపించుకుంటే అందుబాటులో ఉంటారు, అడిగే హక్కు ఉంటుంది



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు చాలా కాలం తర్వాత స్థానికులకు( లోకల్ అభ్యర్థి) ఓటు వేసే సమయం వచ్చిందని ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి కాకుండా స్థానికులకు ఓటు వేసి గెలిపించుకుంటే స్థానిక సమస్యలు తీర్చడంలో ముందుంటారని నేతికార్ ప్రవీణ్ లాల్ పిలుపునిచ్చారు. చాలా కాలం నుండి ఇతర నియోజకవర్గ నాయకులు సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని పాలించి ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. అదే కాకుండా స్థానిక సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు డబ్బుల ప్రలోభాలకు లొంగి స్థానికులకు కాకుండా ఇతరులకు ఓటు వేస్తే మనకే చాలా నష్టమన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని కనీస అభివృద్ధి కూడా జరగలేదని గత పది సంవత్సరాల నుండి అంతర్గత రోడ్లు, కరెంటు స్తంభాలు, వీధి దీపాలు, తాగునీరు, రోడ్ల మరమ్మత్తులు రోడ్డు విస్తరణలు, డ్రైనేజీ సమస్యలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని ఇలాంటి చిన్నపాటి సమస్యలు కూడా తీర్చడంలో గత పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు. బస్తీలలో కొత్త రోడ్లు ఇప్పటివరకు వేసిన దాఖలాలు లేవని ప్రవీణ్ లాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో స్థానికులు బరిలో ఉన్నందున వాళ్లకు ఓట్లు వేసి నియోజకవర్గ అభివృద్ధి అయ్యేటట్లు చూసే బాధ్యత స్థానిక ప్రజలపై ఉందని ప్రజలు స్థానికులను గెలిపించుకుంటే ఏ సమయములో అయిన అందుబాటులో ఉండడంతో పాటు స్థానిక సమస్యలపై వాళ్ళని అడిగే అధికారం స్థానికులకు ఉంటుందని గుర్తు చేశారు. లోకల్ ముద్దు, నాన్ లోకల్ వద్దు అని సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు లోకల్ అభ్యర్థులను ఎంచుకొని ఓటు వేసి గెలిపించాలని నేతికార్ ప్రవీణ్ లాల్ పిలుపునిచ్చారు.

## చింతమడకలో ఓటు హక్కు వినియోగించుకోనున్న సీఎం కేసీఆర్



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) :** సెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం రేపు చింతమడకకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. కేసీఆర్ చింతమడక గ్రామంలోని 13వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత బుధవారం చింతమడక చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్, పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుపై ఆదేశాలు ఇచ్చారు. ప్రతిసారి కేసీఆర్ స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించ ుకుంటున్నారు. మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పోలీస్ అధికారులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. స్థానిక సాయుధ బలగాలు, హెూంగార్డులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, హెూంగార్డ్‌లు, రైల్వే పోలీసులతో పాటు కేంద్ర బలగాలు సీఆర్పీఎఫ్, ఝార్ఖండ్ సహా వివిధ రాష్ట్రాల ఆర్మ్డ్ ఫోర్స్‌తో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను జియో ట్యాగింగ్ చేశారు. పలుచోట్ల డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు.

## బిర్లా టెంపుల్‌లో గ్యారెంటీ కార్డుతో రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల కార్డుతో బిర్లా టెంపుల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం రేవంత్ రెడ్డి, తెలంగాణ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, అంజన్ కుమార్ యాదవ్, వీహెచ్ తదితరులు కలిసి గాంధీ భవన్ నుంచి బిర్లా టెంపుల్‌కు బయలుదేరారు. ఎక్కువమందితో వెళ్తే కోడ్ ఉల్లంఘన అవుతుందని వారిని పోలీసులు గాంధీ భవన్ వద్ద అడ్డుకున్నారు. దీంతో నలుగురైదుగురు నేతలు మాత్రమే వెళ్లారు. బిర్లా టెంపుల్ వెంకటేశ్వరస్వామి వారి పాదాల ముందు గ్యారెంటీ కార్డును పెట్టి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాంపల్లి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588